
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 18, డిసెంబర్ 2024 16 పేజీలు

2లో...

## కార్మిక రత్న జాతీయ అవార్డు అందుకున్న ఉదయ్ కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ఐరిణి ఉదయ్ కుమార్ కార్మిక రత్న నేషనల్ అవార్డును అందుకున్నారు. సింగరేణి ఇపి ఆపరేటర్‌గా, యుజి ఆటో ట్రేడ్స్‌మెన్ అసోసియేషనల్ జనరల్ సెక్రటరీగా కార్మిక వర్గంలో ఆయన అందిస్తున్న సేవలను గురించి బహుజన సాహిత్య అకాడమీ ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది.



## మెరుగ్గా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించాలి

**ప్రీ స్కూల్‌లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి**

**మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమాధికారిని అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర వైజర్‌లను ఆరా తీశారు.

2లో...



## ట్రాఫిక్ ఇబ్బందులు రోడ్డుపైనే కూరగాయ విక్రయాలు

2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ టవర్ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, నిజాంబాద్ రోడ్ బీటు బజార్ ప్రాంతంలో సమీకృత మార్కెట్ నిర్మించారు కానీ వాటిని వినియోగంలోకితే కపోవడంతో రైతులు రోడ్ల వెంటనే కూరగాయలు విక్రయించడంతో ఆరోడ్డు వెంట వెళ్లే వాహనదారులు విద్యార్థులు పాదాచారులకుప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్నాయి.

**రైతు బజార్ నిర్మించినా నిరుపయోగం**

**సమీకృత మార్కెట్ వినియోగంలోకి రాని వైనం**

**కోట్లు పెట్టి నిర్మించారు గాలికి వదిలేశారు**

**అధికారులు దృష్టి పెట్టాలని పలువురు వేడుకోలు**

## కోడెల పంపిణీకి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి

**గోశాలలో కోడె, ఆవు వివరాలు ప్రతి రోజు రిపోర్ట్ చేయాలి**

**కలెక్టర్ అనుమతి లేకుండా మూడవ దశ పంపిణీ ఎలా జరిగింది? నివేదిక అందించాలి**

**పంపిణీ చేసిన 1975 పశువుల ప్రస్తుత స్థితి గతుల పై శుక్రవారం నాటికి నివేదిక అందించాలి**

**కోడెలు, ఆవుల పంపిణీ చేసే లబ్దిదారుల జాబితా పై కలెక్టర్ సంతకం లేనంత వరకు జాబితా ఫైనల్ కాదు**

**వేములవాడ ఆలయ గోశాల పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల బ్యూరో , డిసెంబర్ 17, ప్రభాతవార్త: రాజన్న దేవాలయం గోశాలకు సంబంధించిన కోడెల పంపిణీకి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితులలో గోవులను పంపిణీ చేసేందుకు వీలులేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను హెచ్చరించారు.

2వ పేజీలో...



## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో..



రాయికల్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా O.P. సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

# కోడెల పంపిణీకి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి

మొదటి పేజి తురువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వేములవాడ ఆలయ గోశాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఇక నుండి జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితులలో గోశాల నుంచి కోడెలను, ఆవుల రైతులకు పంపిణీ చేసేందుకు వీలు లేదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 1975 పశువులను గోశాల నుంచి పంపిణీ చేశామని, వీటిలో మొదటి దశలో 1278 కోడెలు, 75 ఆవులు, రెండవ దశలో 389 కోడెలు, 45 ఆవులు, మూడవ దశలో 188 కోడెలు పంపిణీ చేసామని అధికారులు వివరించారు. మొదటి, రెండు దశలకు మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని పంపిణీ చేయగా, కలెక్టర్ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా మూడవ దశ పంపిణీ ఎలా జరిగిందని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. మూడవ దశ పంపిణీకి గల కారణాలపై సమగ్ర నివేదిక అందించాలని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో పంపిణీ చేసిన 1975 పశువుల స్థితి గతుల పై నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పశువులను పంపిణీ చేసే సమయంలో వాటికి ట్యాగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయం, పోలీస్ సిబ్బంది విచారించి ఎంపిక చేసే వరకు ఏ లబ్ధిదారుడికి గోశాల నుంచి పశువులను ఇతర జిల్లాలకు పంపిణీ చేసేందుకు వీలు లేదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు



వేములవాడ లోని 2 గోశాలలు, ఆలయ ఆవరణలో గల కోడెలు, ఆవులు ఇతర పశువుల వివరాలు తెలియ జేయాలని కలెక్టర్ తెలిపారు. కోడెలు, ఆవుల పంపిణీ చేసే లబ్ధిదారుల జాబితా పై కలెక్టర్ సంతకం లేనంత వరకు జాబితా ఫైనల్ కాదని స్పష్టం చేశారు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతి వారం రివ్యూ సమావేశం ఉంటుందని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు జరగాలని, ఎక్కడ ఎటువంటి అవకతవకలు ఉండటానికి వీలులేదని, ఆలయానికి సంబంధించిన ప్రతి అంశం తన దృష్టికి రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, వేములవాడ ఆలయ ఇంచార్జి ఈఓ రాజేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి డిపిఆర్ఓ వి శ్రీధర్ వేములవాడ తాసిల్దార్ మహేష్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు... రోడ్డుపైనే కూరగాయ విక్రయాలు



మొదటి పేజి తురువాయి..

పాత బస్టాండ్ మినీగ్రౌండ్ ప్రాంతంలో రైతు బజార్ నిర్మించారు కానీ అందులో కూరగాయలు విక్రయించక ఆ ప్రాంతాల్లోని రోడ్డు వెంటనే కూరగాయలు విక్రయించడంతో ఆ ప్రాంతం గుండా వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు సమీకృత మార్కెట్లో ప్రారంభించకపోవడంతో రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన ల్యాండ్ రెండు ఎకరాల ఆరు గంటల భూమిని జగిత్యాల మున్సిపల్ కు కేటాయించగా మూడు సెలు నిర్మిస్తున్నారు అందులో ఒకటి కూరగాయలు రెండవది మటన్ చికెన్ మూడోది పూలు విక్రయాలు జరపడానికి నిర్మాణాలు చేపట్టినారుఏ సమీకృత మార్కెట్ యాడ్ నిర్మాణానికి 4 కోట్ల 50 లక్షలు పెట్టి నిర్మించగా నేటికీ ప్రారంభం కాకపోవడంతో పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమీకృత మార్కెట్ యార్డును ప్రారంభించకపోవడంతో కూరగాయలు విక్రయించే రైతులు మహిళలు నటరాజ్ చౌరస్తాం నిజాంబాద్ రోడ్డు, ఎల్ జి రామ్ లాడ్జ, కొత్త బస్టాండ్ , టవర్ సర్కిల్ ,వివిధ రోడ్డు కూడళ్లలో కూరగాయలను రోడ్డు పై అమ్ముచు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే అదునుగా చూసుకొని కొందరు వ్యాపారస్తులు రోడ్డు పైకి సామాను లను పెట్టుతూ ట్రాఫిక్ ఇబ్బందుల కు గురి చేస్తున్నారు ఈ సమీకృత మార్కెట్ ను ప్రారంభించక పోవడం వల్ల ఇదే అదునుగా చూసి కొందరు షెడ్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతునఎల్ నట్లు సమాచారం .కూరగాయలు రోడ్ల వెంట విక్రయాలు చేపట్టడంతో ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ఆయా ప్రాంతాల వెంట స్కూలు కాలేజీ విద్యార్థులు వెళ్లడం చేత ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు కోరుకోవడంతోపాటు ప్రమాదాలకు గురవుతున్నారు. సమీకృతం మార్కెట్ యార్డు రైతు బజార్లలో మధ్యాహ్నం రాత్రి వేళలో యువకులు గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించడం గంజాయి సేవించడం అడ్డాలు వేయడం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు సత్వరమే ఈ నూతన సమీకృత మార్కెట్టును వినియోగం లోకి తేవడంతో పాటు రైతు బజార్ లోపల కూరగాయలు విక్రయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అలాగే తూర్పు ప్రాంతంలో ఉన్న మార్కెట్ లోపల విక్రయించాలని పలువురు కోరుతున్నారు.



# కార్మిక రత్న జాతీయ అవార్డు అందుకున్న ఉదయ్ కుమార్




మొదటి పేజి తరువాయి..

ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమనియన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందజేసిన వారిలో బిఎస్ఎ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మాన్వీర్ సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్ ఉన్నారు. కార్మిక రత్నా అవార్డు అందుకున్న ఐరిణి ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంతమంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# మెరుగ్గా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమాధికారిని అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర వైజర్లను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడ కనపడలేదని, అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్లకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని సూచించారు. ప్రీ స్కూల్‌లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్ల ఎదుగుదలను 100శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని సూచించారు. సంక్రాంతి నాటికి జిల్లాలో అనాథ శరణాలయాలకు, అనాథ పిల్లలకు సంబంధించి సంపూర్ణ వివరాలను సేకరించి నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం రంగంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న సఖీ కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించి, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి, జనవరి 1 నూతన సంవత్సరంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ పంచాయతీ రాజ్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను అనంతరం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, పెద్దపల్లి మున్సిపల కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# సమస్యలకు నిలయాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ళు

**-ప్రారంభించిన,సంవత్సరన్నర కాలానికే పగుళ్లు**

**-నిర్మాణ పనుల్లో లోపించిన నాణ్యత**

ఎండపల్లి ,ప్రభాతవార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్ రూం ఇండ్లు పథకం కొందరి నిర్లక్ష్యం కారణంగా మసకబారింది. అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల కక్కుర్తి, లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో తక్కువ సమయంలోనే గోడలకు పగుళ్ళ వస్తున్నాయనీ, తలుపులు, కిటికీలు విరిగిపోతున్నాయనీ. కొద్ది పాటి వర్షానికే లీకేజీలు,పగుళ్ల ఏర్పడి, లబ్ధిదారులు భయాందోళనకు గురవుతున్నారు, మండలంలోని



కొండపూర్ లో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించింది. అప్పటి మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా 23 .02.2023 న ఘనంగా ప్రారంభించారు.గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు సంతోషం ఎంతో కాలం నిలవలేదు. ప్రారంభించిన ఏడాది లోపె ఇండ్లకు పగుళ్ల ఏర్పడడం తో. సమస్యలపై ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక లబ్ధిదారులు,తమలో తాము సతమత మవుతున్నారు.సమస్యలకు నిలయాలుగా.ఉన్నాయని కొద్ది పాటి వర్షాలు కురిస్తేనే ఇండ్ల స్లాబులు,. సెల్లార్లో నీరు నిలువడంతో అక్కడే ఉండే విద్యుత్ మీటర్లు, వద్ద గోడలకు కరెంట్‌షాక్ వస్తుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ ఇసుకకు బదులుగా, డస్ట్ ను, నాసి రకం సామగ్రి,ఉపయోగించడంతో స్లాబ్‌పై పగుళ్ల ఏర్పడి, పెచ్చులూడుతున్నాయనీ గోడలకు నిమ్మెచ్చి కారుతున్నాయనీ.కొన్ని ఇళ్లలో కిటికీలకు అద్దాలు లేకపోవడంతో, చేసేదేమీ లేక కొంత మంది సొంతంగా లబ్ధిదారులుస్లాబు పైన వివిధ పనులు, ఇంటి మరమ్మతులు చెయించుకుంటున్నారు,కొంత మంది, కిటికీలకు, తాత్కాలికంగా, సంచులను ఏర్పాటు చేసుకున్నారు. కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అయినా, సమస్యలకు నిలయాలుగా మారిన,నాసి రకం, డబుల్ బెడ్ రూం ఇళ్ల సమస్యల పట్ల దృష్టి సారించి,తమకు న్యాయం చేయాలని లబ్దిదారులు వేడుకుంటున్నారు,

## గ్రామ పంచాయతి కార్మికుల ముందస్తు అరెస్ట్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ వెళ్తున్న వారిని అరెస్టు చేసి గొల్లపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్తున్న గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ జీవో 51 రద్దుచేసి జీవో 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కారోబార్లను బిల్ కలెక్టర్ లేదా సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని పంచాయతి కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు తగదని ఈ సందర్భంగా అన్నారు గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరారు.అరెస్టు అయిన వారిలో జంగిలి ఎల్లయ్య, సాతాళ మహేష్, చెవులమద్ది రాజయ్య, తడగొండ సురేష్ , జేరిపోతుల అంజయ్య, చెవుల మద్ది గంగ స్వామి, లచ్చయ్య,జమున ,లక్ష్మి , పోచమ్మలు ఉన్నారు.

## లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి

ఎండపల్లి ప్రభాతవార్త:

లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలనీ, మండల బిఆర్ఎస్ నాయకులు,నిరసన తెలియ జేశారు, తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కే.టీ.ఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశానుసారంగా మండలంలోని సూరారం గ్రామంలో బారాస మండల అధ్యక్షులు సింహచలం జగన్ ఆధ్వర్యంలో నిరసన తెలియ జేస్తూ,లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, జైల్ లో ఉన్నా రైతులను,బేషరతుగా వెంటనే విడుదల చేయాలని,అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సింహా చలం జగన్, రాజారాంపల్లి తాజా మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, బారాస శానబండ గ్రామ శాఖ అధ్యక్షులు గాదం భాస్కర్,నాయకులు పడిదేం వెంకటేష్, చింతల తిరుపతి,ఉప్పు రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సులో ముప్పై ఆరు తులాల బంగారు నగలు చోరీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తక్కళ్లపల్లికి చెందిన మిట్టపెల్లి జలజ కు చెందిన ముప్పైఆరు తులాల బంగారు నగలు సోమవారం రోజున బ్యాంకులో డిపాజిట్ చేద్దామని జగిత్యాలకు వెళ్లగా కొన్ని అనివార్య కారణాలతో డిపాజిట్ చేయకుండా కుదరకపోవడంతో తన స్వగ్రామం తక్కళ్లపల్లి వెళ్లేందుకు జగిత్యాల పాత బస్టాండ్ లో మంచిర్యాల డిపోకు చెందిన బస్సులో తిరుగు ప్రయాణం చేసి ఇంటికి వెళ్లి బ్యాగులో బంగారు నగలు వెతకగా అవి కనిపించకపోవడంతో వెంటనే బాధితురాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బస్ స్టాండ్ తదితర ప్రాంతాల్లో సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సినీ ఫక్కీలో చోరీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని నాగులపేట్ గ్రామంలో సినీ ఫక్కీలో చోరి జరిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నక్క జమున ఇంట్లోకి రాగి, ఇత్తడి, వెండి వస్తువులకు పాలిస్ వేస్తామని తెలిపి తన దగ్గర ఉన్న రెండు తులాల బంగారం తీసుకొని అట్టి బంగారాన్ని దొంగిలించి నకిలీ బంగారాన్ని అంటగటి ్ట పారిపోయారు. బాధితురాలు జమున ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## గుండెపోటుతో గల్ఫ్ కార్మికుడు మృతి

ధర్మపురి ప్రభాతవార్త:



కుటుంబ పోషణ కోసం కూలి పనిపై సౌదీకి వెళ్లిన ఓ గల్ఫ్ కార్మికుడు గుండెపోటుతో మరణించగా ఇన్ కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.స్థానికులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలంలోని జన గ్రామానికి చెందిన కోడూరు నారాయణ గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధి కోసం వ్యవసాయ కూలీ పనిపై సౌదీ వెళ్తూ, వస్తున్నాడు. చివరగా ఆరు నెల క్రితం వెళ్లిన నారాయణ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా ఆలస్యంగా సమాచారం వచ్చింది. మృదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం సాయం అందించాలని కుటుంబ సభ్యులతో పాటు స్థానిక గల్ఫ్ కార్మికులు కోరుతున్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం లోని దట్నూర్ గ్రామానికి చెందిన అలిశెట్టి ఆనందం(45) మద్యానికి బానిసై ఆత్మహత్య.గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసైన ఆనందం సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి నైలాన్ తాడుతో ఊరి వేసుకుని మరణించాడని భార్య రుక్మిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిర్ర సతీష్ కుమార్ తెలిపారు

# నేరాలు-దారుణాలు

## నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన డ్రైవర్ కు సంవత్సరంన్నర జైలు శిక్ష

చందుర్తి డిసెంబర్ 17 ప్రభాతవార్త:




నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన డ్రైవర్ కి సంవత్సరంనర జైలుశిక్ష విధిస్తూ జిల్లా సేసన్స్ జడ్జి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు, సీఐ కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, జనవరి 12వ తేదీ 2014న కొనరావుపేట మండలానికి చెందిన గడిపల్లి మల్లేశం, తాటకర్ల శంకర్ పనిమీద సింగరవేణి కిషన్ అనే వ్యక్తి నడుపుతున్న ట్రాక్టర్ ఎక్కారు, డ్రైవర్ కిషన్ ట్రాక్టర్ ని నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడంతో ట్రాక్టర్ బోల్తాపడగా ట్రాలీలో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు,మృతుల బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి విచారణ అధికారి మాలకొండ రాయుడు కిషన్ పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, ప్రాస్యూక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా కొనరావ ుపేట్ ఎస్సై సూచనల మేరకు కోర్ట్ కానిస్టేబుల్ మోహన్ సాక్షియులను ప్రవేశపెట్టగా కేసు యొక్క పూర్వపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఇదే తీర్పును సవాలు చేస్తూ నిందుతుని తరుపున న్యాయవాది జిల్లా కోర్టులో అప్పిలుకు వెళ్లగా ఈరోజు నేరస్తుడైన సింగరేణి కిషన్ కు సంవత్సరంనర శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి తీర్పునిచినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఎండి అమర్ అను వ్యక్తి ఇంట్లో మంగళ వారం 15 క్వింటాల్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ కిరణ్ కు మార్ తెలిపారు. ఎలాంటి ప్రభు త్వ అనుమతి లేకుండా బియ్యం నిల్వ ఉంచిన సమాచారం అందుకున్న పోలీసులు పీడీఎస్ బియ్యం స్వాధీనపరచుకొని,నిందితుడు ఎండి అమర్‌పై కేసు నమోదు చేసి , పీడీ ఎస్ రైసును తదుపరి చర్య గురించి సివిల్ సప్లై అధికారులకు పంపిం చినట్లు ఎస్ ఐ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**- ఏడుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్**


**-10 వేల 480 రూపాయల నగదు, ఏడు సెల్ పోన్లు స్వాధీనం**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి ఏడుగురు పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 10 వేల 480 రూపాలతో పాటు ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజేష్ తెలిపారు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ , టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామ శివారు ప్రాంతంలో, కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్ళని పట్టుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం సుల్తానాబాద్ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో బిజిగిరి మల్లేష్ గర్రెపల్లి, బొట్ల రమేష్ దూలికట్ట, జెట్టి సంపత్ గర్రెపల్లి , గీకురు సంపత్ గర్రెపల్లి, మద్దెల సుదాకర్ నరసయ్య పల్లి , బొల్లం లక్ష్మణ్ గర్రెపల్లి, గాజుల కిరణ్‌కుమార్ గర్రెపల్లి లను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు

కోరుట్ల వార్త



# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా విద్యాధికారి కె.రఘు**

కోరుట్ల, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా వైద్యాధికారి కె.రఘు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల కాల్వగడ్డలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ స్థాయి సమావేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్య బలపడాలంటే ఉపాధ్యాయులు పిల్లల స్థాయిని గుర్తించి తగువిధంగా విద్యాబోధన జరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా బోధన చేస్తూ, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లో గల ఎంపీపీఎస్ గడి స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లాస్ రూంలను, రికార్డులను, మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అడ్లగట్ట శ్రీనివాస్, మండల విద్యాధికారి గంగుల నరేష్, ఎంఎన్ఓ మార్గం రాజేంద్రప్రసాద్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశం, రిసోర్స్ పర్సన్ పాటిల్ ధరందిప్, శివప్రసాద్, మహేష్, దామోదర్, రణదీర్, హరినాథ్, గడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, ధనలక్ష్మీ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామ 121బూత్ అధ్యక్షులు నగేష్ తల్లి కొద్దిరోజుల క్రితం మరణించగా, కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన 6వ వార్డు 126బూత్ అధ్యక్షులు సంపతి మల్లేశం, భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన పెడిమల్ల రాజు, ప్రభాకర్‌ల తల్లి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఘనంగా శ్రీఅయ్యప్ప పడిపూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి స్వగృహంలో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాళ్ల సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఎడ్ల రమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు భరోసా ఇచ్చింది బీఆర్ఎస్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పెన్షనర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 43శాతం పెన్షన్ సవరణ చేసి భరోసా నిచ్చిందని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎస్టీఓ లావణ్యల చేతుల మీదుగా 36మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల కార్యదర్శి హరి అశోక్‌కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి.సైఫొద్దీన్, సంయుక్త కార్యదర్శి రాజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుక గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శివసాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన వడ్డెపల్లి మారుతి శస్త్ర చికిత్స నిమిత్త రక్తం ఓ-పాజిటివ్ అవసరమని కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన సేవాదళ్ సహాయ కార్యదర్శి చెన్న విశ్వేష్‌చే రక్తదానం చేయించి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన యువకున్ని నాగరాజుతో పాటూ రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అభినందించారు.

## నిధుల ప్రొసిడింగ్ అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 9వ వార్డులోని శాలివాహన కుమ్మరి సంఘం కమ్యూనిటీ



హాలుకై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధులు మంజూరీ చేయగా, నిధుల ప్రొసిడింగ్‌ను సంఘ సభ్యులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేని నరేష్, నాయకులు ఇందూరి తిరుమలవాసు, సోరుపాక రమేష్, చరణ్, గిన్నె అశోక్, సాగర్, రణదీర్, తిరుమల్, శ్రీనివాస్, రాజేందర్, బీజేపీ, బీజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాజీపల్లిలో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న భవనంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హెచ్చరించారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో మంగళవారం జరిగిన



ఎఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆట్లాడారు. రామగుండం కార్పొరేషన్ పరిధి కాజీపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అక్రమంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనుకాల నూతన భవనం తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీకి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో చలనం లేదని, అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న టౌన్ ప్లానింగ్ ఎసిపిని, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుదీర్ కుమార్, వినయ్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల కోసం స్థల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల కేంద్రంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమగు స్థలం కోసం మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలోని స్థానిక నాయకులు స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక గల సుమారు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్గం నర్సారెడ్డి, ఉర్మాట్ల నర్సయ్య, మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్, దొనిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ల ముందస్తు అరెస్ట్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

కారోబార్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కారోబార్ల యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం ధర్నాకు పిలుపునిచ్చారు. ధర్నా పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్లే కారోబార్లను కోరుట్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో కారోబార్ మండలాధ్యక్షుడు వనతడుపుల అనీల్‌కుమార్, ఉపాధ్యక్షులు భీమనాతి రవికుమార్, కార్యదర్శి అప్పు ప్రమోద్, దాసరి రమేష్, లక్ష్మీనారాయణ, అశోక్, మొండయ్య, వెంకటి, రాజేష్, రాజ్‌కుమార్ తదితరులున్నారు.



## సేవా కార్యక్రమాలతో విశ్రాంత ఉద్యోగుల బిజి బిజీ

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ విశ్రాంత ఉద్యోగులను గుర్తించి వారిని పూలమాల శాల్వాతో ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు చీకోటి రమణయ్య మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అనంతరం విశ్రాంత ఉద్యోగులు పలు సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా గడుపుతున్నారని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి విరమణ పొందిన అనంతరం సమాజ సేవకు సమయం కెటాయిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని రమణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ మండల ప్రధాన కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, కోశాధికారి శ్యామకూర వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గద్దం తిరుపతిరెడ్డి, జనార్దన్, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, నారాయణ, లింగారెడ్డి, సన్మాన గ్రహీతలు మిడిదొడ్డి మచ్చయ్య, చిటుమల్ల వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం కేంద్రంగా మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామాన్ని నూతనంగా మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని అసెంబ్లీలో కోరారు. ఆది శ్రీనివాస్ వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు

## మాజీ జడ్పీ చైర్మన్ దావసంత సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని జగిత్యాల తాసిల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ....భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది. ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటూన్నాం. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూము లను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయ మాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి. తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా... నిరంకుశంగా, పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజక వర్గం తన జాగీరుగా భావిస్తూ... తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచివేతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నాము. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తు న్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండలా ఆధ్యక్షులు తుమ్మ గంగాధర్, ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లం మల్లేష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ అవరి శివకేశరీ బాబు నాయకులు ఎల్లాల దామోదర్ రావు చిట్ల రమణ, వెంకటేశ్వరావు గంగా రెడ్డి హారీష్ సనీత్ రావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగ రెడ్డి భగవన్ సాయి చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**-జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్. సోఫియా**

**-86 మంది విశిష్ట పెన్షనర్లకు పురస్కారాలు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 17:



పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్.సోఫియా అన్నారు. జిల్లా కేంద్రంలోతెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో మంగళవారం జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం లో ముఖ్యఅతిథిగా సోఫియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘ నంగా సన్మానించారు. పెన్షనర్లకు పొదుపు పథకా లపై ఐ.సి.ఐ.సి.ఎస్.బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ కనీస సదుపాయాలు లేని మారు మూల ప్రాంతాల్లో ఉద్యోగులు, పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశార న్నారు. ప్రస్తుతం పెన్షనర్ల సమస్యల పరిష్కా రానికి, గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి హరి ఆశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను ,సంఘ సభ్యులను అభినందించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాడిన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయ మన్నారు. అలాగే పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలని, పీ.ఆర్.సి.ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని, రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని, తదితర ప్రధాన డిమాండ్ల తో పాటు, కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్, అసిస్టెంట్ రవి, జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు, ,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, తొగిటి గంగాదర్, కె.సుధాకర్, కరుణ, విజయలక్ష్మి ,జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లాగచర్ల ఘటన పై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

రాయికల్ ప్రభాతవార్త :

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాయికల్ తీశిశీ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాంకు వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ తీశిశీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్ ,మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, స్థానిక కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, కన్నక మహేందర్ మాజీ లీశిశి సంధ్యరాణి సురేందర్ నాయక్, మాజీ తిలీది ఛైర్మన్లు ఎలుగందుల ఉదయశ్రీ , మారంపెల్లి రాణి సాయికుమార్ , మాజీ లీశిగిది లు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్ ,మాజీ తిలీది వైస్ ఛైర్మన్, కొల్లూరి వేణు , తీశిశీ నాయకులు సోహైల్, కంటే గంగారాం, గణేష్, శ్రీను, వెంకటేష్ నాయక్, సంజీవ్, ప్రసాద్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



# గర్ల్స్ హైస్కూల్ విద్యార్థికి కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన అండర్ 17 బాలుర కిక్ బాక్సింగ్ పోటీల్లో జగిత్యాల పట్టణం గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న యు. అభిలాష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల పీడి రాధిక తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించి ధ్రువపత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మరింతగా క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామానుజన్ జి జయ శ్రీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య ..రజాక్. కమలాకర్ రెడ్డి.. రాజేందర్.. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# లగచర్ల ఘటనపై అంబేద్కర్ కి వినతి పత్రం

ప్రభాతవార్త, కొడిమ్యాల:



తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న ప్రభుత్వ అణచి వేతల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి 10 నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా పాశవికంగా పేద రైతన్నల పైన ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, పోలీసులు చేస్తున్న థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నామని అక్రమ కేసులు పెట్టి రైతన్నలను జైల్లో పెట్టి రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యల నుండి కాపాడాలని వినతి పత్రంలో తెలియజేసినట్లు కృష్ణారావు తెలిపారు. రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేధింపుల నుండి కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎంద్రకాయల శ్రీనివాస్, ఆకునూరు, మల్లయ్య, దేవయ్య, రవి, మహేష్, ఐలయ్య, శ్రీకాంత్, అంజయ్య, బక్కయ్య, శేఖర్, లక్ష్మీరాజం, రమేష్, పోశయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

ప్రభాత వార్త, కొడిమ్యాల:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మూడు రోజుల ధ్యాన శిక్షణ తరగతులు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ ఫౌండేషన్ మెంటర్ మంచాల కృష్ణ విద్యార్థులకు ధ్యానం చేసే పద్ధతిని నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మానసిక ఒత్తిడి దూరమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల తమ లక్ష్యసాధనలో ముందుండాలంటే తప్పకుండా ధ్యానం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యా యల నిరసన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఎంటిఏ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భగ్గా శిలిగితిగిళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచ య్య మాట్లాడుతూ ముఖ్య మంత్రి సానుకూ లంగా స్పందించి మోడల్ స్కూల్ లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఒకే నోటిఫికేషన్ కింద ఎన్నిక కాబడి, తగిన మెరిట్ అర్హత ఉన్నప్పటికీ అడ్మినిస్ట్రేటివ్ కారణాల వల్ల దశల వారీగా నియామకాలు చేపట్టడం వల్ల జరిగిన నష్టాన్ని నోషనల్ సర్వీస్ కల్పించుట ద్వార న్యాయం చేయాలని , చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రమోషన్లు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలు దశాబ్ద కాలంగా పరిష్కారం కాకపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి సానుకూల పరిష్కారం లభించే వరకు శిలిగితి గిళీ సంఘం ప్రకటించిన నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల రమేష్ ,ప్రిన్సిపాల్ సత్యనా రాయణ,రాజ్యలక్ష్మి,శ్రీధర్ బాబు, సంధ్య శ్రీనివాస్,భాగ్య లక్ష్మి,స్నేహలత,అనిల్,రాధాకృష్ణ,సంధ్య,విజయ్,అనిత, నరేందర్, తదితరులు పాల్గొన్నా రు

## సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ హన్మాజీపేట గ్రామంలో గుట్ట పైన గల రామాలయానికి నూతన సిసి రోడ్ నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయగా మంగళవారం రోజున భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారాం జిల్లా అధికార ప్రతినిధి జుంబర్తి దివాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్ మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ ఎస్సారెస్పీ నిర్మి చైర్మన్ లక్ష్మణ్ బొడ్డు మహేష్ బొడ్డు సుధాకర్ రాజన్న మైదం గంగాధర్ లింగు రవి స్థానిక గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది

### - ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త ..



జిల్లా సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జీవితకాల వెన్ను ముక్క వ్యాధులతో బాధపడుతున్న అత్యధిక మద్దతు అవసరం వున్నా 16 మంది దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. దీని ద్వారా వారికి కావలసిన వైద్య సేవలు, మద్దతు దినసరి చర్యల మద్దతు మొదలగు అత్యధిక అవసరాల కొరకు ప్రభుత్వం తరపు సహాయం అందించడానికి బెంచ్ మార్క్ వికలాంగత్వం కలిగిన దివ్యంగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ వారికి అన్ని విధాలుగు అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ వారికి అన్ని విధాలుగు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డ్పీ తీ.నరేష్ , జిల్లా జిల్లా వైద్యాధికారి డ్పీ ప్రమోద్ ,సూపరింటెండెంట్ డ్పీ రాములు, ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, సీనియర్ సహాయకులు చంద్రమోహన్, సదరం కోఆర్డినేటర్ కుమార్ మరియు దివ్యంగులు పాల్గొన్నారు

## లగాచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలని అంబేద్కర్ కు వినతి పత్రం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో లగాచర్లపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలుముల రమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలాదోస్తోందని అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అంచివేత గురవుతున్నారని పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసి లాగా చేస్తోందని లగాచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించడం సరికాదని రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ తత్వం అవమానియం అణచివేత విధానాలకు నిరసనగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నిరసన తెలియజేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించలని రాజ్యాంగ నిర్మాత అయినా అంబేద్కర్ కి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిత్రం రవీందర్, మెరుపు రాజేశం, గడ్డమీది రామచంద్రం మరియు మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటువంటి ఏ సంతోష్ కుమార్ నిర్మల్ జిల్లా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయం పర్యవేక్షకులుగా పదోన్నతి లభించింది అక్కడ డ్యూటీ విధిలో చేరారు ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు డి వి ఏ హెచ్ ఓ డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బి నరేష్ ఆధ్వర్యంలో జరిగింది బదిలీపై వెళ్లినటువంటి సీనియర్ అసిస్టెంట్ శ్రావణిని కూడా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి కార్యాలయపు ఎనిమిరేటర్ వెంకటరమణ పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్లు శైలజ కార్యాలయపు సిబ్బంది ఆఫీస్ సభార్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు

## 18వేల ఫిక్స్డ్ వేతనాన్ని ఆశా వర్కర్లకు నిర్ణయించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రూ.18వేల ఫిక్స్డ్ వేతనాన్ని ఆశా వర్కర్లకు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన రాష్ట్ర బస్సు జాత ఉదయం 10గంటలకు గోదావరిఖనికి చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి నాయకత్వంలో సిఐటియు నాయకులు, ఆశా కార్యకర్తలతో మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద జాత బృంద నాయకులు పి.జయలక్ష్మి, ఆర్.నీలాదేవి, పి.గంగమని, ఆర్.సాధన, ఎస్.పద్మ, కె.సునీత, ఎం.బాలమణిలకు స్వాగతం పలికారు. అనంతరం జాత బృందం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు 18వేల వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎం.రామాచారి, ఎన్.బిక్షపతి, నెర్వట్ల నర్సయ్య, జి.లక్ష్మారెడ్డి, ఆశా కార్యకర్తలు పుష్పలత, రాజకుమారి, నాగజ్యోతి, సిహెచ్.రాధ, ఎ.శ్రీలత, ఎన్.మంజుల, టి.సృజన, దీప, మహేశ్వరీ, సుజాత, వాణి, వరలక్ష్మి, రాజయ్య, టి.నరహరి, రవి, బాలకృష్ణ, ఎ.నర్సింగ రావు తదితరులున్నారు.




## ఎల్లమ్మ ఆలయం వద్ద గ్రామస్తుల నిరసన

### ఆలయ నిర్వహణ గ్రామస్తులకు అప్పగించాలని బైఠాయింపు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయం ఎండోమెంట్ పరిధి నుండి గ్రామస్తులకు నిర్వహణ బాధ్యత అప్పగించాలని మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేసి ఆలయం ఆవరణలో బైఠాయించారు.దీంతో ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.కాగా గత మంగళవారమే ఎల్లమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్ అధికారులు స్వాధీన పరుచుకున్న విషయం విదితమే. ఈ విషయమై గ్రామస్తులు ఎల్లమ్మ ఆలయాన్ని ఎండోమెంట్ లో కలపవద్దని నిరసన కార్యక్రమాలు చేపట్టారు.మంగళవారం రోజు దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రాగా.. ఈ ఓ కాంత రెడ్డి సిబ్బంది తో ఎల్లమ్మ ఆలయం వద్దకు వచ్చారు.దీంతో గ్రామస్తులు భారీ సంఖ్యలో ఈ ఓ ను అడ్డుకునే ప్రయత్నం చేసి,గ్రామస్తుల ఆధీనంలో ఉన్న ఎల్లమ్మ ఆలయాన్ని తిరిగి గ్రామస్తుల ఆధ్వర్యంలో నడిపించేందుకు ఆర్డర్ తీసుకొస్తామని అప్పటి వరకు దేవాదాయ శాఖ రావద్దోని కాంతరెడ్డి ని గ్రామస్తులు కోరగా.. ఆయన మాట్లాడుతూ...మీరు సరైన ఆర్డర్ తో వారం వరకు రావాలని మా పనులకు ఆటంకం కలిగించొద్దని గ్రామస్తులతో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న మెటుపల్లి సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బందితో ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ఎస్ఐ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామ రాజ గోపాల స్వామి మరియు భవాని సహిత మహాలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పొత్కపల్లి అ య్యప్ప స్వాములకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేసిన పొత్కపల్లి ఎస్..ఐ(తేజస్విని అశోక్‌రెడ్డి)దం పతులు ఏర్పాటు చేసినారు ఎస్సై జి అశోక్ రెడ్డి కి వారి కుటుంబానికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా అయ్యప్ప స్వాములు స్వామి వారిని కోరారు

## సెంట్రల్ ఆర్మీ పోలీస్‌గా ఎంపికైన యువకుడు

ప్రభాతవార్త, బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోమన్పల్లి గ్రామానికి చెందిన బీస లక్ష్మి మల్లేష్ యాదవ్ దంపతుల కుమారుడు బీస హరీష్ ఇటీవల స్టాఫ్ సెలక్షన్ కమిటీ నిర్వహించిన పోటీ పరీక్షల్లో జీ డీ సెంట్రల్ ఆర్మీ పోలీస్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షురాలు తొట్ల మంజుల మల్లేష్ యాదవ్ శాలువాతో సత్కరించి,మా గ్రామానికి చెందిన హరీష్ కి ఉద్యోగం రావడం చాలా గర్వంగా ఉందని , వీరి స్ఫూర్తి మా గ్రామ యువతి యువకులకు ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సల్ల లక్ష్మి, సీపతి లక్ష్మి, ఆసరి లావణ్య,గట్టు శిరీష,మల్లీశ్వరి, విజయ, లక్ష్మి, పద్మ,సత్తవ్వ పాల్గొన్నారు.



# రైతులపై దాడులను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని, రైతులపై దాడులను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. బడుగు బలహీన వర్గాల రైతులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం మంగళవారం అందజేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వానికి బుద్ధి రావాలని, బుద్ధి చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదన్నారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూ రైతన్నల భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారాని అన్నారు. పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నాము. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు చక్రపాణి, ఆకునూరి శంకరయ్య, గూడూరు ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఐదు సంవత్స రాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూములు అర్హులైనటువంటి పేదలకు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని అన్నారు. ఈ ఇండ్ల నిర్మాణం జరిగిన ప్రాంతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడం గమనర్హమన్నారు. అర్హులైన పేదలు డబల్ బెడ్ రూమ్ ల కోసం చూసి, చూసి అశలు మానుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న అర్హులైన పేదలను గుర్తించలేదని అన్నారు. వెంటనే అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసి పేదలకు న్యాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో పరిశీలన జరిపి పంపిణీ జరిగేలా చొరవ తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా నాయకుడు బాచుపల్లి శంకర్, ప్రశాంత్, శంకర్, వంశీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు..

### విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

తంగళ్ళపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం నిర్వహించారు. సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎడమల హనుమంత రెడ్డి మాట్లాడుతూ ధరం స్వరూప నాకార 1972 నుండి పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. ప్రభుత్వం ప్రసాదించే బిక్ష మాత్రం కాదని ఉద్యోగి పదవి విరమణ పొందిన తర్వాత సమాజంలో , కుటుంబంలో గౌరవంగా జీవించడానికి అతను చేసిన సేవలకు గౌరవప్రదంగా జీవించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో వాదించి తీసుకువచ్చినటువంటి పెన్షనర్ పథకం అని దీనిని అనుసరించి ప్రతి ఉద్యోగి తాను చేసిన సేవకు, కాలానికి తగిన రీతిలో పెన్షన్ ఉండాలని 17 డిసెంబర్ 1982లో ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించిందని పేర్కొన్నారు. అందుకే డిఎస్ నకార అని పెన్షన్ పితామహుడుగా గౌరవంగా సంబోధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు బిగుల్ల పరశురాములు, క్యారం భూమయ్య, సంపత్, రామచంద్రం, గట్టుపల్లి రాజయ్య, భూపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి తరలిన పద్మశాలి సంఘ నేతలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి మంగళవారం గంభీరావుపేట మండల పద్మశాలి సంఘ నేతలు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారం హైదరాబాదులో నిర్వహించగా ప్రమాణ స్వీకారానికి పలువురు పద్మశాలి సంఘ నేతలు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి, యెల్లె బాలకృష్ణ, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మేర్గు నాగభూషణం, మాజీ అధ్యక్షులు యెల్లె బాబురావు, గ్రామ పద్మశాలి సంఘ అధ్యక్షులు యెల్లె దేవేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీ గాథ గణేష్, ఉపాధ్యక్షులు యెల్లె దేవేందర్, మేర్గు రమేష్, యెల్లె గంగారాం, సామలేటి రాజేందర్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మండల సూర్య దినపత్రిక రిపోర్టర్ కాసారపు శ్రీధర్ గౌడ్ తల్లి ఇటీవల మరణించారు. మంగళవారం వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, తడగొండ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని సీనియర్ పెన్షనర్లు కె. హనుమండ్లు, సిహెచ్. నారాయణ రెడ్డి, టి. నర్సయ్య లను సన్మానించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మండల శాఖ గౌరవ అధ్యక్షులు సి. రామరాజు మాట్లాడుతూ..... డిఎస్ నకరా పెన్షనర్ల సమస్యలపై పోరాటం చేసి పెన్షనర్ల హక్కును కాపాడారని, పెన్షన్ అనేది యజమాని దయాదాక్షిణ్యము కాదని, అది ఉద్యోగి హక్కు అని, గతంలో చేసిన సేవలకు గుర్తింపు మాత్రమే అని, పదవి విరమణ అనంతరం అతని వృద్ధాప్య జీవితం గౌరవంగా ఉండాలని, అతడు స్వశక్తి పై జీవించాలని అన్నారు. పెన్షనర్ల సమస్యలపై పోరాడిన డిఎస్ నకరా చిరస్మరణీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ద్యావనపల్లి శ్రీహరి, దండు రాజ మల్లయ్య, కమిటీ సభ్యులు మల్యూరి వెంకటయ్య, మారం చంద్రయ్య, భూమయ్య పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జాతీయ స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ నందు జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన 13 మంది విద్యార్థులకు గైడ్ టీచర్, ఎస్కార్ట్ టీచర్లను మంగళవారం సత్కరించారు. హైదరాబాద్ లోని అరణ్య భవన్ నందు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని పొన్నాల వినీల తో పాటు, గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు మూడుసార్లు సైన్స్ కాంగ్రెస్ లో జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేలా కృషిచేసిన ఉపాధ్యాయుడు తాడూరి సంపత్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి కార్యదర్శి సుంకే రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించగా, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి వినీలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి సిబ్బంది సాంబశివరెడ్డి, ప్రొఫెసర్ సయ్యేదా అజీమ్, నితీష్ రెడ్డి, కృష్ణ లతోపాటు విద్యార్థులు మరియు గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తే చర్యలు

నర్సింహులపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా ఆకేరువాగు నుండి ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని అకేరువాగు ప్రాంతం జయపురం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 6ట్రాక్టర్లను పట్టుకున్నారు.

# పోలీసుల సేవలు మరువలేనివి

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ విద్యానగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ పోలీస్ అధికారులు మంగళవారం నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పోలీస్ కమీషనర్ తో పాటు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందిచారన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడటం వల్లే ఈ రోజు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు. ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్‌లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమీషనర్ పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు రాజమౌళి, ముంతుజా, మల్లయ్య, లింగయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు

## మాజీ జెడ్పీటిసి శేఖర్ గౌడ్



**మానకొండూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లాగ చర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని, తక్షణమే కేసులు ఎత్తివేయాలని మానకొండూరు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లగచర్ల రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నిర్బంధించినందుకు నిరసనగా మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు కట్ట సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమం కోసం పాటుపడిందన్నారు. రైతులపై కేసులు పెట్టి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల మధు, నెల్లి శంకర్, ఆంజనేయులు, గుర్రం కిరణ్, బోద రాజశేఖర్, గడ్డం సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులపై పెట్టిన కేసులను,వారికీ బేడీలు వేసి దాదాపు 35 రోజులు జైల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని, దాదాపు 40 రోజులుగా తాము చేయని తప్పుకు, తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు తమ భూమి ప్రభుత్వం గుంజుకుంటుంది. మేం ఇయ్యమని చెప్పిన పాపానికి లగచర్ల గ్రామానికి సంబందించిన గిరిజన రైతులు, దళిత రైతులు, బలహీన వర్గాల రైతులను దాదాపు 30 రోజుల పైచిలుకు జైల్లో పెట్టి, వాళ్లకు సంకెళ్ల వేసి వాళ్ళ పైన థర్డ్ డిగ్రీ ని ప్రయోగించిన దుర్మార్గపు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలు, అణచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి రైతన్నలను కాపాడాలని,లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బంధించి, రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణచివేత విధానాలను మానుకోవాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో పాటు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, మండల నాయకులు దుడ్డెల లక్ష్మినారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, బీసీ సెల్ అధ్యక్షులు హన్మాండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి,కొమ్ము కొమురయ్య, సదానందం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమిలీ ఎన్నికలు

# అనర్ధదాయకం

## మేడి అంజయ్య



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం వచ్చిన కొన్నాళ్ళ వరకు అయిదేళ్లకోసారి జమిలీ ఎన్నికలు జరిగినా ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా విఫలం కావడం వలన దేశ రాష్ట్ర స్థానిక ప్రభుత్వా లకు నిరంతర ప్రజా స్వామ్య ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుపుకుంటున్న వ్యవస్థగా వుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ఒకే సారి అన్ని ఎన్నికలు పూర్తి చేయాలనుకోవడం అరంభంలో సాధ్యం అయినట్టుగా భవిష్యత్తు ఎన్నికలు కూడా అదే తీరుగా జరిగే అవకాశం వుండదన్నారు. మధ్యలో ప్రభుత్వం పడిపోయిన సందర్భంలో ఎన్నికలకు వెళ్ళాల్సి వస్తే మిగిలిన గడువుకు మాత్రమే ఎన్నికలు నిర్వహించ డం జరుగుతుందన్నా రు. లోక్ సభలో 542/233 రాజ్యసభలో 234/108 స్థానాలు కలిగిన కేంద్ర ప్రభుత్వం జమిలీకి తెరతీయడం క్రియాశీలక రాజకీయ శిరచ్చేదంగా వుందన్నారు. ప్రాంతీయ పార్టీల ఉనికి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంటుందన్నారు. దేశంలో ఏదో ఒక జాతీయ పార్టీకి కొమ్ము కాయాల్సి న దుస్థితి స్థానిక ప్రభుత్వాల వరకు ఈ చీడ దాపురిస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి బీటలు వారే అప్రజాస్వామిక విధానాలు జమిలీ వ్యవస్థలో ఎదురవుతాయన్నారు. ప్రపంచంలో 40కోట్ల జనాభా కలిగిన కెనడా 10కోట్ల జనాభా కలిగిన స్వీడన్ దేశాల్లో తప్ప మరెక్కడా జమిలీ నిర్వహణ లేదన్నారు. 142కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో నిరంతర ప్రజాస్వామ్య ప్రక్రియ నిర్వహణ లేకుంటే నియంతృత్వ పోకడలు ఏర్పడి వినాశనానికి దారి తీస్తాయన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి నిర్భందించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత విధానాలకు నిరసనగా రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండలం లోని మహాత్మా నగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావుల రమేష్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఎన్నికల్లో అబద్దాల హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మండి పడ్డారు. ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే కాంగ్రెస్ సింగల్ డిజిట్ కే పరిమితం అన్నారు. ఈ కార్యక్రమం లో కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పి టిసి ఉల్లేంగుల ఏకానందం, కరీంనగర్ మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఎలుక ఆంజనేయులు, మాతంగి లక్ష్మణ్, జక్కని రవీందర్, పొన్నాల సంపత్,పాశం అశోక్ రెడ్డి వేల్పుల మల్లయ్య యాదవ్,నాయిని వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి

**శంకరపట్నం ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం రోజున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్పట్నం మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంటా మైపాల్ మీడియాతో మాట్లాడుతూ లాగాచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయో గించారని ఆయన ఆరోపించారు. రైతన్న చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ అణచివేత విధానాల పాల్పడుతుందని విమర్శించారు. ఈ సంఘటన నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే బే శరత్ గా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీకాంత్ గౌడ్ ,చెరుకు వెంకటేశం గౌడ్, బుర్ల మొగిలి, మోత్కూరు సమ్మయ్య, గొడిశాల తిరుపతి గౌడ్, పోశయ్య, గాండ్ల తిరుపతి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చాంద్ పాషా,రాజేందర్, గుర్రం సంపత్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం

## కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్,ప్రభాతవార్త:కేజీబీవీ విద్యార్థినుల సృజనాత్మకత అద్భుతమని, వారు తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కార్నివాల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ, శాంతక్లాజ్ , డెకరేషన్ హౌస్, టిష్యూ పేపర్లు తదితర వస్తువ్రులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.వారికి శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలకు కార్నివాల్ ఏర్పాటు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కుల మతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలకు సంబంధించిన వస్తువులు తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే కరీంనగర్, తిమ్మాపూర్, చొప్పదండి, చిగురుమామిడి, గంగాధర కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో ఉంచగా, మంగళవారం శంకరపట్నం, మానకొండూర్ కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను అందుబాటులో ఉంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇచ్చి ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు కృపారాణి తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి కార్నివాల్ సందర్శించి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతిగా వెయ్యి రూపాయలు అందించారు. కార్యక్రమంలో కేజీబీవీల ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆందోళ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లఘుచెర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు..మంగళవారం కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివి రామక్రిష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై కరీంనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు జివి.రామకృష్ణ రావు మాట్లాడుతూ దళిత గిరిజనులు రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు భూములను ఇవ్వమని, జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినపట్టించుకోకుండ రైతులపై కేసులు పెడుతున్నారని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను చేశారని ఆరోపించారు..అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బండారి వేణు, కంసాల శ్రీనివాస్, గందె మాధవి మహేష్, జంగిలి సాగర్, దిండిగాల మహేష్, కరీంనగర్ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి , జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దీకొండ కుల్దీప్ వర్మ, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షౌకత్,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

చిగురుమామిడి, ప్రభాతవార్త: గ్రామీణ యువతను క్రీడ రంగంలో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామానికి చెందిన మేకల మధు, పిట్టల నరేష్ కబడ్డీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి మధుసూదన్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మంగళవారం రోజున జరిగిన ఈ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ఈ ఇద్దరు యువ క్రీడాకారులు త్వర లోనే సీఎం కప్ పోటీల్లో కరీం నగర్ జిల్లా తర ఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. మండలం నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల రేకొండ గ్రామస్థులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఇద్దరు క్రీడాకారులకు శుభాకాం క్షలు తెలిపారు. యువత లో క్రీడాపట్ల ఆసక్తిని పెంపొందించి ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు సద్వినియోగం అవుతున్నాయ ని వారు అభిప్రాయ పడ్డారు.



కరీంనగర్ వార్త

# యాదవ సంఘం భవనానికి భూమి పూజ



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సిపాలిటీలు, గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు రోడ్లు,మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.. యాదవ సంఘ భవనానికి పది లక్షల రూపాయలు, హైమాస్ లైట్లకు రెండున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్,సాయిని తిరుపతి,శ్రీధర్ రెడ్డి,రాజిరెడ్డి,కాల్వ మల్లేశం,కాల్వ మురళి,కాల్వ అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# 21న వెయిట్,పవర్ లిఫ్టింగ్ పోటీలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఈ నెల 21న జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ , పవర్ లిఫ్టింగ్ సీఎం కప్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. మండల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఈ విషయమును గమనించి వెయిట్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఈనెల 21న ఉదయం 9 గంటలకు ప్రాంతీయ క్రీడా పాఠశాల కరీంనగర్ లో వారికి సంబంధించిన పత్రాలతో హాజరు కావాల్సిందిగా కోరారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ గ్రామానికి చెందిన తడకపల్లి శ్రీకర్(25) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం మృతుడి శ్రీకర్ అంతక్రియలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొని, మృతుడి తండ్రి నారాయణను, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, మండల నాయకులు పిట్టల మధు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌పిఎస్, సిపిఎస్ విదానాన్ని రద్దు చేయాలి

## జిల్లా అధ్యక్షులు జనార్ధన్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

పెన్షనర్ల అనుభరాలు నేటి ఉద్యోగులకు పాఠాలుగా ఉంటాయని, పెన్షనర్ల సేవలు మరువలేనివని హుజురాబాద్ ఆర్డివో రమేష్ బాబు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో, హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో పెన్షనర్స్‌డే సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట శాఖల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా పెన్షనర్స్ ఆండ్ రిటైర్ట్ పర్సన్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కట్ట నాగభూషణ చారిలు ముఖ్య అథితులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆర్డివో రమేష్ బాబు మాట్లాడుతూ వివిధ శాఖల్లో తమ పదవులు నిర్వహించి, పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ అనుభవాలను నేటి తరానికి బోదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కట్ట నాగభూషణ చారిలు మాట్లాడుతూ పెన్షనర్స్ తమ పెన్షన్స్ రాజ్యాంగబద్ధంగా పొందడానికి మూల కారకుడైనటువంటి ఎస్ నకార పెన్షనర్లకు అరాధ్య దైవం అని, వారి సేవలు అజారామరం, చిరస్మణీయమని తెలిపారు. పెన్షనర్స్ పితమహుడు డిఎస్ నకార ఆయన సేవలను వారు



కొనియాడారు. ఈపిఎఫ్ 95 మరియు సిఎం పిఎఫ్ 98, సింగరేణి ఉద్యోగులకు కనీస పెన్షన్ 15వేల రూపాయలు పొందునట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎన్‌పిఎస్, సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పెన్షనర్ల పితమహుడు డిఎస్ నకార చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి పి శివరామకృష్ణ, టిఎస్‌జిఆర్‌ఈఎ హుజురాబాద్ మండల శాఖ అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్ పాషా, విష్ణుదాసు గోపాల్‌రావు, జిల్లా నాయకులు తిరుమలయ్య, గరిగ చంద్రయ్య, చొల్లేటి మల్లారెడ్డి, చీకట్ల సమ్మయ్య, బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునురుద్దిన్, రామస్వామి, వీరస్వామి, శీలం మల్లేషం, మారెపల్లి మొగిలయ్య, సుదాకర్, సనత్‌కుమార్, కనుకయ్య, దొంత హరికిషన్, సాంబయ్య, రామకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చెరిపెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వారి నేతృత్వంలో శనిగరం గ్రామ ఎమార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గాన్ని వెంటనే వర్గీకరించాల్సిన అవసరాన్ని వివరించి చెప్పారు. ఈ ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా చెరిపెల్లి వరకుమార్, ఉపాధ్యక్షులు చెరిపెల్లి రాజు, వక్కల నాగరాజు, అధికార ప్రతినిధిగా చెరిపల్లి మధుకర్, ప్రధాన కార్యదర్శి మేకల అనిల్, కార్యదర్శి చెరిపల్లి మహేందర్, గౌరవ అధ్యక్షులుగా బొచ్చు ఆమోస్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరిపల్లి ప్రవీణ్, చెరుపల్లి రాజు, అల్లకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను విడుదల చేయాలి

## -- బిఆర్ఎస్ నాయకులు డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని బిఆర్ఎస్ నాయకులు, రైతులు సమర్పించారు. ఫార్మాస్యూటికల్ కంపెనీ కోసం తమ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా, బలవంతంగా లాక్కోవడాన్ని నిరసిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన రైతులు తమ భూములను ఫార్మాస్యూటికల్ కంపెనీ కోసం ఇవ్వమని నిరసన తెలియజేసినందుకు, అట్టి రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారని, లగచర్ల గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన, దళిత రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని నిరసిస్తూ, కమలాపూర్ మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ చర్యలను నిరసనకారులు ఖండించారు. తమ భూములను ఫార్మాస్యూటికల్ కంపెనీకి ఇవ్వమని నిరసన వ్యక్తం చేసినందుకు అక్రమంగా అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద రైతులు, గిరిజనులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తోందని,



వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, కమలాపూర్ మాజీ సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి మారేపల్లి నవీన్ కుమార్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ గెలిచిన క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేసిన ఎంపీడీవో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ లోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో మంగళవారం సీఎం కప్ పోటీల్లో విజేతగా నిలిచి జిల్లా స్థాయికి చేరుకున్న కమలాపూర్ మండలానికి చెందిన క్రీడాకారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు దాతల సహకారంతో టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండె బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కూడా సీఎం కప్ పోటీల్లో గెలుపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి తమ మండలానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులు టీ షర్టులు అందుకొని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సుస్థిర వ్యవసాయ పద్ధతులపై మహిళా రైతులకు శిక్షణ

కమలాపూర్, ప్రభాత వార్త:

మంగళవారం గూడూరు రైతు వేదికలో బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులు, కూలీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీఐ ప్రాజెక్ట్ పియు రిస్కోపింగ్ మేనేజ్‌మెంట్ మేనేజర్ మహేందర్ పాల్గొని పత్తి సాగులో రసాయన పురుగుమందుల సురక్షిత వినియోగం, వాటి వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సేంద్రియ ఎరువుల వినియోగంపై కూడా ఆయన దృష్టి సారించారు. కెవికె హోమ్ సైన్స్ ప్రశాంతి, మహిళా రైతులు, కూలీలకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి, వారి ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చాల్సిన అవసరం గురించి మాట్లాడారు. పొలాల్లో పనిచేసేటప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను కూడా ఆమె వివరించారు. గూడూరు క్లస్టర్ ఏఈవో ప్రశాంత్ మాట్లాడుతూ భూసార పరిరక్షణ ప్రాముఖ్యత, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సేంద్రియ ఎరువులను ఉపయోగించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా



రైతులకు పిపి కిట్‌ల పంపిణీ కూడా జరిగింది. ఈ కార్యక్రమం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, మహిళా రైతులు, కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం గురించి నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది పియురెస్కోప్ మేనేజర్ మహేందర్ (కెవికె) హోమ్ సైన్స్ సైంటిస్ట్ ప్రశాంతి, గూడూరు క్లస్టర్ ఏఈఓ ప్రశాంత్, బీసీ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, ఈరబోయిన సతీష్, రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల కొమురయ్య

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల కొమురయ్య గౌడ్ ను నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా నియమించారు. నియోజకవర్గ అధ్యక్షుడు పెరమళ్ళ సదానందం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర నాయకుడు మాటూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల కొమురయ్య గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జూపాక దాసరి ఐలయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిబిఎం - 16 కాలువకు మరమ్మతులు చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మార్కెట్ యార్డ్ నుండి రాఘవరెడ్డి పేట వరకు ఉండే డిబిఎం - 16 కాలువకు మరమ్మత్తులు చేయాలని డిబిఎం - 16 కాలువ మాజీ వైస్ చైర్మన్ సొల్లు బాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మార్కెట్ కమిటీ నుండి డిబిఎం - 16 కాలువ ప్రారంభమవుతుందని, రంగాపురం, శాలపల్లె, ఇందిరానగర్, ఇల్లంతకుంట మీదుగా సిరిసేడు నుండి రాఘవ రెడ్డి పేట వరకు డిబిఎం - 16 కాలువ ఉంటుందని అన్నారు. ఈ కాలువ చాలా అధ్వాన్నంగా తయారయిందని, ముండ్ల పొదలు, చెట్లతో ఉండడంతో చివరి వరకు నీరందదని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలు మరమ్మతులు చేయాలని ఆయన కోరారు.

## గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపిడివో

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయితీలను మంగళవారం జమ్మికుంట ఎంపిడివో కే. భీమేష్ సందర్శించారు. 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల నిమిత్తం అన్ని గ్రామ పంచాయితీల తుది పోలింగ్ కేంద్రాల జాబితాను అన్ని గ్రామ పంచాయితీల నందు జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో ప్రకటించడం జరిగిందని ఎంపిడివో భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# లగచర్ల రైతులను జైల్లో పెట్టడం అమానుషం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మా భూములు ఇవ్వమన్నందుకు లగచర్ల రైతులను జైల్లో పెట్టడం అమానుషమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అవివేత విధానాలకు నిరసనగా, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులై కాంగ్రెస్ దమనకాండను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. మేం భూములు ఇవ్వమన్నందుకు ఆ రైతులపై కేసులు పెట్టి, జైల్లో పెట్టిన సందర్భంలో ఆ రైతులలో ఒక రైతు గుండె నొప్పి వస్తుందని, ఆసుపత్రికి తీసుకు వెళ్తూ మానవత్వాన్ని మరిచిపోయి ఆ రైతుకు సంకెళ్లు వేసి ఆసుపత్రికి తీసుకు వెళ్లడం శోచనీయమని అన్నారు. అసలు ఆ రైతు చేసిన నేరం ఏమిటని, వాళ్ల భూములు ఎటువంటి ఫార్మాసిటీకి ఇవ్వమని, మేము బ్రతకాలి, ఇక్కడ కాకుండా ఎక్కడైనా పెట్టుకోండి అంటే వాళ్ల మీద కక్ష కట్టి వాళను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ, వాళ్లను జైల్లో పెట్టి, వాళ్లను హింసించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. అమాయకులైన లగచర్ల రైతులకు న్యాయం చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, కౌన్సెలర్లు పి.చంద్రశేకర్, నాంసాని సరేష్ బాబు, రేవల్లి స్వామి, లైశెట్టి బిక్షపతి, కో ఆప్షన్ సభ్యులు ఫహీమ్, రామగిరి చంద్రమౌళి, నాయకులు పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్‌తోపాటు తదితరులున్నారు.

# ఇచ్చిన హామీ ప్రకారం ఆశావర్కర్లకు రూ.18వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలి

**యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేల ఫిక్స్ వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించాలని సిఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత పెద్దపల్లి జిల్లా కేంద్రానికి మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఐటిఐ గ్రౌండ్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 18వేల ఫిక్స్ వేతనంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్ట బద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధిక పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. గత 19 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్లను గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి హక్కులను కాలరాసిందని, వెట్టి చాకిరి చేయించుకుందని, సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సంవత్సరం గడుస్తున్నప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించకపోవడంతోనే బస్సు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశాలు ఆదరించారని, వారిని పట్టించుకోకపోతే మరోసారి సమెమకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.జ్యోతి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శారద, డి.రజిత, జ్యోతి, ఎన్.స్వప్న, శివలీల, కె.స్వప్న, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, జిల్లా నాయకులు సీపల్లి రవీందర్, అంజయ్య, వనజ, ప్రశాంత్, వెంకటస్వామి, ఆశా వర్కర్లున్నారు.

# రెండవ ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని చలో అసెంబ్లీకి రెండవ ఏఎన్ఎంలు పిలుపునివ్వడంతో మంగళవారం పలువురు ఏఎన్ఎం లను పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నామని , మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి ఇంతవరకు రెగ్యులర్ చేయకపోగా, ఖాళీ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వకపోగా, ప్రభుత్వం పనిభారం మోపడంతో రాత్రింబవళ్లు వెట్టి చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రెండవ ఏఎన్ఎం లను, రెగ్యులర్రైజేషన్ చేస్తానని కాలయాపన చేశారని, అప్పుడు ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలిపారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పద్ధతి అవలంబిస్తూ మమ్మల్ని అక్రమ అరెస్టులు చేస్తూ, మా యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండో ఏఎన్ఎమ్ లకు పై అధికారులు చేయాల్సిన పని కూడా తమపై మోపడంతో ఆన్లైన్ పనులతో పాటు గర్భిణీ స్త్రీలను గుర్తించడం ప్రభుత్వ డెలివరీలు చేయించడం వివిధ రోగాల బారిన పడిన ప్రజలను గుర్తించి వారికి మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెగ్యులర్ ఏఎన్ఎంల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మిమ్మల్ని ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్



చేయాలని ఈనెల 29న జరిగే రాత పరీక్ష రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని వారు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కడారి సునీల్ వారికి సంఘీభావం తెలిపి రెండవ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు కడారీ సునీల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి, శారద, రజిత, రమాదేవి, రాజేశ్వరి, భూలక్ష్మి, వీణ, పద్మాంజలి పాల్గొన్నారు.

# 18న ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 18న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.నాగలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నందు కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్బర్ షెడ్యూల్డ్ కులాల ప్రతినిధుల నుంచి ఎస్సీ వర్గీకరణపై వినతులు స్వీకరిస్తారని, ఎస్సీ వర్గీకరణపై జరిగే బహిరంగ విచారణ కార్యక్రమానికి ఆసక్తి గల ఎస్సీ వర్గాల సభ్యులు వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 31లోపు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డిసెంబర్ 31లోపు మైనారిటీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31లోగా డిజిఓబి ఎంఎంఎస్.జివోవి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు హార్డ్ కాపీ జిల్లా ఐనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అందించాలని అన్నారు. ఆసక్తి గల మహిళలు డిసెంబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలని, నిరుద్యోగ నిరుపేద మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.

# పెద్దపల్లి వార్త



## గాయపడ్డ నెమలి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఎర్రం జగన్ పొలంలో ఎనిమిది గంట ప్రాంతాల్లో నెమలి లేవలేని స్థితిలో ఉండడం చూసి పొన్నం వెంకటేష్ గౌడ్ ద్వారా పెద్దపెల్లి బీట్ ఆఫీసర్ రామ్మూర్తికి చరవాణి ద్వారా సమాచారం అందించి బీట్ ఆఫీసర్ కు అప్పగించారు. బీట్ ఆఫీసర్ యువకులని అభినందించారు. వారితో కొప్పల అజిత్, సంగెం వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ మాత విగ్రహ ఆవిష్కరణ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య జన్మ దిన సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలోని బాలి కల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర స్వతీ మాత విగ్రహ స్థాప నకు కృషి చేయగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించి , పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కొంజర్ల వెంకటయ్య ఈ పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహాన్ని నెలకొల్పడం చాలా గొప్ప విషయం అని, ప్రతిరోజు ప్రతీ విద్యార్థిని ఉదయాన్నే చదువుల తల్లిని ప్రార్థించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకొని చదువులో బాగా రాణించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో కొంజర్ల వెంకటయ్య చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడుతూ, ఇంత చక్కని ఆలోచన చేసిన వారిని అభినందిస్తూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూలికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి, అమరగాని ప్రదీప్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్, బండి రాజన్న, అట్ల ఆంజనేయులు, ఎండి అంకూస్, పురుషోత్తం, మనమండ్ల శ్రీనివాస్, కిష్టయ్య, భూమ య్య మేరుగు రమేష్, మేర శ్రీను, కనుకయ్య, రమేష్, అశోక్, సాయిప్రసాద్, వివిధ కుల సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అప్లికేషన్లు పరిశీలించిన జెడ్పి సీఈఓ

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ కె నరేందర్ ఇందిరమ్మ ఇళ్ల అప్లికేషన్ మంగళవారం పరిశీలించారు మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వివరాల పై ఆరా తీశారు, ఎంపికలో అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరించి ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి అదేవిధంగా కస్తూరిబా బాలికల పాఠశాల సందర్శించి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మండల కేంద్రంలో రోడ్డు వైండింగ్ జరుగుతున్న తీరును పరిశీలించినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి తిరుపతి, ఎంపీఓ షబ్బీర్ పాష, ఏఈ జగదీష్, పంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు



# రైతులకు పంటల సాగుపై అవగాహన ఉండాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మీ**

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రతి రైతుకు పంటల సాగుపై తప్పకుండా అవగాహన ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ప్రతి రైతుకు ఆరుతడి పంటల పైన పంటల సాగు పైన ఎరువులను వినియోగించే విధానం పైన తెగులు పురుగులను నివారించడం పైన రైతులు తప్పకుండా అవగాహనను కలిగి ఉండాలని అన్నారు ప్రతి రైతు భూసార పరీక్షలను తప్పకుండా చేసుకోవాలని అన్నారు పంట దిగుబడి వచ్చేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవాలని రైతులకు సూచించారు ఈ



కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రియదర్శిని మండల వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జోష్ణ తాళ్లపల్లి సాయి ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు అనంతరం చొప్పదండి పట్టణంలోని పలు పెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ నిర్వహణ మందుల లభ్యతను పరిశీలించారు.




# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు సైనిక విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ స్కూల్ విద్యార్థులు సీఎం కప్పు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ మేరకు మంగళవారం కరీంనగర్ లో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో పోటీలలో సైనిక్ స్కూల్ విద్యార్థులు మాస్టర్ సిద్దార్థ, సురేష్, చంద్రశేఖర్, రాము ఇంటర్మీడియట్ మొదటి సంసత్సరం విద్యార్థులు రేజ్లింగ్ లో, మాస్టర్ నరేష్, రోహిత్, రవిచంద్ర లు బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కెసి రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, శ్రీనివాస్ ఎస్ వి పి, ప్రమోద్ రాజు జె వి పి ఇనాక్ బాలసుందర్రావు పిడి, విక్రమ్ పి ఈ టి సైనిక్ సిబ్బంది సిబ్బంది అభినందించారు.

# అణచివేత విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

మల్యాల, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలపై అరాచకాలు, అణచివేతల విధానాలకు పాల్పడుతుందని, ల గ చర్ల రైతుల పై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకొని వారిని వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని కోరుతూ మంగళవారం మల్యాల మండలం బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం కి వినతి పత్రం అందించారు, తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా రైతులపై జరుగుతున్న అరాచకాలను రాష్ట్ర ప్రభుత్వ విధానాల నుంచి రైతులను రక్షించాలని ఈ సందర్భంగా వారు అంబేద్కర్ ను కోరారు , అంతేకాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, పోతారం సింగిల్ విండో చైర్మన్ ఐలనేని సాగర్ రావు, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి ,బుచ్చన్న, గడ్డమల్లారెడ్డి, గంగర్సాజ నాయకులు సామల దేవర్సాజ, బద్దం రాజేశ్వర్ రెడ్డి, అనిల్ రెడ్డి, బెజ్జంకి చిన్న దుర్గయ్య, తిరుపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరసయ్య, అమీర్ ,మిట్టపల్లి దశరథం, మల్యాల గణేష్, గుడిసె రవి, నరేష్ గౌడ్, అరుణ్, గుండేటి సంతోష్, మహేష్ చందు నరసింహారెడ్డి ,సంజీవ్, స్వామి గౌడ్ ,జలపతి రెడ్డి పాల్గొన్నారు

# వెండి అభయ హస్తము పుస్తకము వితరణ

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి వెండి అభయ హస్తం వెండి పుస్తకాన్ని వితరణచేసి భక్తిని చాటుకున్నారు ఈమేరకు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విజయ కొమురెల్లారెడ్డి అలియాస్ జీకే రెడ్డి దంపతుల కూతుర్లు దూడిపాల సృజన ఏనుగు సుజాత సాఫ్ట్వేర్ ఉద్యోగులు అమ్మవారిపై భక్తుప్రపత్తులతో వెండి అభయ హస్తాన్ని అమ్మవారు ధరించే పుస్తకాన్ని బహుకరించారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లకు వాటిని అందజేశారు ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించి వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని దీవించారు మరికొంత దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ ఉద్యోగులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

# మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం మ్యాడ పల్లి గ్రామానికి చెందిన ముద్దం గంగవ్వ అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టి కి తీసుకెళ్లారు, ఈ మేరకు ఆమెకు వైద్య చికిత్స ల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 20500 విడుదల చేయించారు, కాగా,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిండు ప్రవీణ్ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కును బాధిత మహిళలకు ఇంటికి వెళ్లి అందజేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ తో పాటు గుర్రాల ఆంజనేయులు ,గుర్రం సురేష్, అన్నారెడ్డి ,జనుప గంగాధర్, మహేష్ ,హరీష్, కొత్తూరు పోచయ్య పాల్గొన్నారు

# ఘనంగా విష్ణువర్ధనాచార్యుల జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వేద పండితులు బ్రహ్మస్వరూపులు పంచాంగ కర్త జగన్నాథం విష్ణువర్ధనా చార్యుల జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులు ఆయనను పూలతో సత్కరించి పట్టు వస్త్రాలను కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి కూర్మాచలం రత్నాకర్ జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్



**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన పిల్లి గౌరవ్వ కుటుంబ పరిస్థితిని చూసి చలించి వారి కుటుంబానికి 05 వేల రూపాయలు చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్ ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమకొండ మహేష్, కనకట్ల దేవయ్య, పిల్లి మహేష్, కనకట్ల శ్రీనివాస్, పిల్లి భూమయ్య,పల్లె ఆంజనేయులు, సురకాని శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, రోండ్ల అనిల్ రెడ్డి బొల్లాడి అనంతరెడ్డి, కనకట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు

# యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన


**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా యాసంగి పంటల సాగుపై శాస్త్రవేత్తల తో పంటలలో సస్యరక్షణ ,ఎన్ పి ఎస్ ఎస్ అగ్రి ఆప్ పై రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా నాయకులు మ్యాక లక్ష్మణ్ ఆధ్వర్యంలో30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల కోసం రైతులు తీసిన డీడీలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యవన ,పట్టు పరిశ్రమల అధికారి దేవప్రసాద్ కి అందజేశారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఉద్యవ న క్షేత్ర అధికారి అనిల్ కుమార్, ఏఈవోలు మంజుల కారుణ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు

# అనాధాశ్రయంలో వృద్దులకు దుప్పట్ల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త




ఎన్ఆర్ఐ హ్యూమన్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ రామన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం టి ఆర్ నగర్ అర్బన్ కాలనికి చెందిన వృద్ధ ఆశయంలో అన్నదానం నిర్వ హించారు, అంతే కాకుండా చలికాలంలో వృద్ధులు అవస్థలు పడ కుండా వారికి దుప్పట్లను కూడా పంపిణీ చేశారు, కార్యక్రమంలో రామన్నపేట కు చెందిన ఎన్ఆర్ఐ హ్యూమన్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కోశాధికారి తో పాటు సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే హక్కు చల్మెడకు లేదు

**వేములవాడ, ప్రభాతవార్త.**



గెలిచిన ఏడాది కాలంలోనే వేములవాడను గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే హక్కు బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావుకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వేములవాడలోని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పున్నమి, అమావాస్యకు వేములవాడకు వచ్చే చల్మెడ ఎన్నికల్లో ఓటమి చెందిన 24గంటల్లోపే వేములవాడను వదిలి వెళ్లారని, గెలిచిన, ఓడిన కానీ 24 గంటలు ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అని అన్నారు. నియోజక వర్గ ప్రజలు బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. అనవసర ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునేది లేదని అన్నారు. వరంగల్‌లో చెల్లని రూపాయి, వేములవాడలో ఎలా చెల్లుతుందని, రాకేష్ రెడ్డి స్థాయిని మరిచి మంత్రిపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మార్కెట్ కమిటీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, కౌన్సెలర్లు ఇప్పపూల అజయ్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేయాలి

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్**

చందుర్తి డిసెంబర్ 17 ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు, ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షులుగా న్యాత నవీన్, చందుర్తి మండల అధ్యక్షులు గా సంతపురి బాలు ఎన్నిక కాగా ఇరువురిని చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు, ఎన్నికల్లో పదవులు రానివారికి చోటు కల్పిస్తామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రత్యేక కృష చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



రాష్ట్రంలో రైతుల ను అణిచివేతలకు గురి చేస్తూ అక్రమంగా కేసులు పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని కోరుతూ గొల్లపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ల పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని దళిత గిరిజనులను అణచివేసే ధోరణి ప్రదర్శిస్తున్నదని అన్నారు లగచర్ల ఘటనలో రైతులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అలాగే రైతుల చేతులకు బేడీలు వేయించి తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, ఫ్యాక్స్ చైర్మన్ గందే మాధవరావు, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమాన్లు, మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు ఒరగంటి అశోక్ రావు, మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, నల్ల శ్యాం, మాజీ ఎంపిటిసిలు గోవిందుల లావణ్య జలపతి, గోలి లక్ష్మీ గంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, ఎడమల మల్లారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, డైరెక్టర్ కచ్చు కొమరయ్య, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆవారి చందు, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, నాయకులు స్నిద్ధకి మల్లారెడ్డి, సింగారపు దొంగన్న, కడమండ వేంకటి, జనప వెంకటేష్, భోజనపు శ్రీనివాస్, పొనగంటి రత్నం, మ్యాదరి రమేష్, బోయపోతూ అనిత, పుట్టపాక సత్యం తదితరులు పాల్గొన్నారు

## తాను చనిపోయిన కానీ అతని కండ్లు సజీవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని తులసినగర్ చెందిన 8వ తరగతి విద్యార్థి పసులేటి సాయి రోషన్ తన ఆరోగ్యం బాగోలేకుండా ఉంటుంది అని నా కొరకు మా తల్లిదండ్రులు చాలా ఖర్చు చేస్తున్నారు అని కుమిలిపోయి మద్యహన్నాం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు ఇది గమంచిన చుట్టూ ప్రక్కల వారు సమాచారాన్ని వారి తల్లిదండ్రులకు తెలుపగ వారు వచ్చి చూసేవరకె ప్రాణాలు పోయాఈ అని తెలిపారు తల్లితండ్రుల కోరిక మేరకు అతని కండ్లను ఎల్వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్ కి దానం చేశారు తల్లి పిర్యాదు తో కేస్ ని ఫైల్ చేశారు

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం**

చందుర్తి డిసెంబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగి న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన అసిరెడ్డి పల్లె, మల్యాల, మరిగడ్డ, రామన్నపేట, కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్, మండల విద్యాధికారి వినయ్ కుమార్, నాయకులు పులి సత్తయ్య, మ్యాకల గణేష్, మర్రి కృష్ణ, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి ఉపాధ్యాయులు, పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తి లో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

చందుర్తి డిసెంబర్ 17 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యా యసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు ప్రారంభించారు, ఈ సంద



ర్భంగా ఆయన మాట్లాడుతు 317 బివి తో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు, సమగ్ర శిక్ష తాత్కాలిక ఉద్యోగులందరికి టైమ్ స్కేల్ వర్తింపజేసి రెగ్యులరైజ్ చేయాలన్నారు, కస్తూర్బా పాఠశాలలకు ప్రభుత్వ ఉపాధ్యాయులని సర్దుబాటు చేయడం సరికాద న్నారు, పెండింగ్ లో ఉన్న డి.ఏ లను ఇస్తూ పిఆర్సి ని వెంటనే ప్రకటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరాఠి అజయ్, ప్యారం లక్ష్మీనారాయణ, మారంపల్లి రాజయ్య, కటుకూరి ముఖేష్ ధర్మపురి శ్రీనివాస్, ఎల్లయ్య, బండ శంకర్ లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాభిషేకము

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసాలో బుధవారం రోజున సంకష్టహర చతుర్థి సందర్భముగా ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల వరకు భక్తులందరికీ స్వయంగా పంచామృత అభిషేకం చేసుకునే భాగ్యాన్ని భక్తులందరికీ ఉచితంగానే పంచామృతాలు కలిపి ఇవ్వబడతాయి తెలిపారు భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ నలమాస గంగాధర్ కోరారు అభిషేకం తర్వాత గణపతి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం తోపాటు వేద బ్రాహ్మణులతో ఆశీర్వాదం తీర్థ ప్రసాదం అందించడం జరుగుతుందని భక్తులందరికీ అందరికీ మహా గణపతి కృపా కటాక్షాలు కలగాలని భక్తులందరూ ఆహ్వానితులే అని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని సూచించారు

## బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికిచేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## నిర్దేశిత రుసుముతో కూడిన ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా

**- వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీర ప్రసాద్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో యువతీ, యువకులకు నిర్దేశిత ఆన్‌లైన్ రుసుముతో కూడిన ద్విచక్ర లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఈ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మేళా నిర్వహించి, డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఈ నెల 19న సాయంత్రం 5గంటల లోపు ఎస్ఎస్‌సి మెమో, ఆధార్ కార్డుతో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని, పేరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్‌లు నిర్వహించి, అర్హత సాధించిన వారికి లైసెన్స్‌లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.




# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



దేశానికి అన్నంపెట్టే రైతులకు సంకెల్లు వేసి జైలుకు పంపించిన లగచర్ల రైతులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు లగచర్ల రైతులకు న్యాయం చేయాలని జైల్లో పెట్టిన రైతులను విడిపించే విధంగా ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని ఆయన అంబేద్కర్‌క వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహస్యం చేస్తుందని అన్నారు. లగచర్ల రైతులకు 35రోజుల నుండి బేయిల్ రాకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. గత పదిసంవత్సరాలు రైతులు సుబిక్షంగ ఉన్నారని నేడు రైతులు జైలుకు వెలుతున్నారని ప్రభుత్వానికి అవసరమైయ్యే భూములు భూసేకరణ చట్టం ద్వార సేకరించాలని బలవంతంగా లాక్కొవద్దని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏవర్గం ప్రశాంతంగా లేరని ప్రశ్నిసే దాడులు కేసులు పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగించాలని ఆయన అంబేద్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మాజీ మున్సిపల్ వైప్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, ఆకుల రాజబాబు, మాచిడి రాజుగౌడ్, ఆసిఫ్, వేల్పుల పోచం, మంథని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నివారణపై విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని మండలంలోని గుంజపడుగు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం 10 వ బెటాలియన్ కు చెందిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. గాయాలు తగిలినప్పుడు రక్తస్రావం కాకుండా ఏవిధంగా కట్లు కట్టాలి, గుండె ఆగిపోయినపుడు సిపిఆర్ చేయడం, పాము కాటు వేసినపుడు ప్రథమ చికిత్స ,పిడుగులు పడినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు ,వరదలు ,భూకంపాలలాంటి విపత్తులు జరిగినపుడు తక్షణం వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా మాక్ డ్రిల్ నిర్వహించారు. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక విషయాలపై అవగాహన పొందారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ ఇట్లాంటి అవగాహన కార్యక్రమాల వలన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడం తో పాటు ఏదైనా విపత్తులు సంభవించినపుడు తమను తాము కాపాడు కోవడంతో పాటు తమ చుట్టూ వున్నా అనేక మంది ని కాపాడడానికి తోడ్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్డి ఆర్ఎఫ్ బృందాన్ని



అభినందించారు. ఈ కార్య క్రమంలో 10 వ బెటాలియన్ ఎన్డిఆర్ఎఫ్ టీం లీడర్ బబ్లు బిశ్వాస్, ఉపాధ్యాయులు కర్రు సురేష్, సంగీత, రవి, వి స్వామి, రవీందర్, కే. స్వామి సమ్మయ్య, భూమయ్య, నరేందర్, విజయలక్ష్మి, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ విధానంలో వరి సాగు

**-అర్బన్ వ్యవసాయ శాఖ అద్వర్యంలో అవగహన సదస్సు**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:




జిల్లాలోని అర్బన్ ఏరియాలో ఉన్న డ్రమ్ సీడర్ విధానంలో వరి సాగు గురుంచి వ్యవసాయ శాఖ అధికారులు అక్కడి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. కాండం గట్టిగా ఉండి వేరు వ్యవస్థ దృఢంగా ఉండి పడిపోని రకాలు ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు తెలిపారు వీలైనంత బాగా చదువుకున్న పొలము ఎత్తు పొలాలు లేకుండా సమాంతరంగా ఉండే విధంగా చూసుకోవాల అని పొలంలో నీరు నిలువ ఉండకూడదు కాబట్టి నీరు ఎక్కువైతే బయటికి పోవటానికి ఏర్పాటు చేసుకోవాలి పెద్దగా ఉన్న పొలాలను చిన్న చిన్న మడలు చేసుకుంటే చదును చేసుకోవడానికి వీలుగా ఉంటుందని డ్రమ్స్ ద్వారా వెతుకునప్పుడు ఈ డ్రమ్ సీడర్ పరికరంకు నాలుగు ప్లాస్టిక్ డ్రమ్ములు ఉంటాయి ఈ విధానంలో కూడా సాధన పద్ధతిలో సిఫారసు చేసిన మోతాదే సరిపోతుంది. కాకపోతే దమ్ములు నత్రజని ఎరువులు వేయకుండా కేవలం వాసరం ఎరువులు పొటాషిరువులు సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వేయాలి కలుపు సమస్యను నివారించడానికి దీనితో చాల లాభాలు ఉంటాయి అని విత్తన మోతాదు 15 నుంచి 18 కిలోలు ఆదా అవుతుంది. పంట ఏడు నుంచి పది రోజులు ముందు కోత కి వస్తుంది నారు పెంపకం నారు పీకడం నాట్లు వేయడం పని ఉండదు కాబట్టి సాగు ఖర్చు ఎకరానికి 2500 మంది 3000 రూపాయల వరకు తగ్గుతుంది మొక్కల సాంద్రత సరిపడా ఉండటం వలన దిగుబడి 10 నుండి 15 శాతం వరకు పెరుగుతుంది తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్త వచ్చు కూలీల కొరతను అధిగమించవచ్చు కూలీలపై ఆధారపడడం తగ్గుతుంది ప్రతికూల వాతావరణ పరిస్థితులలో పంట కాలం కోల్పోకుండా నీరు అందుబాటులో ఉన్నప్పుడే పంటను సాగు చేసుకునే అవకాశం ఉంది. ఈ పద్ధతి వానకాలం కంటే వ్యాసంగికి చాలా అనుకూలంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు సొంతిల్లు సాధించడమే సిఐటియు లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు సొంతిల్లు సాధించడమే సిఐటియు లక్ష్యమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. యూనియన్ జిడికె ఓసిపి 5 ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌కె గౌస్ అధ్యక్షతన మంగళవారం గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణికి కంపెనీకి, రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా సొంతిల్లు సాధించవచ్చని తెలిపారు. కార్మికునికి యాజమాన్యం సొంతిల్లు అమలు చేస్తూ, క్వార్టర్లకు మున్సిపల్ బిల్లులు తదితర అనేక మెయింటెనెన్స్ సంబంధిత ఖర్చులన్ని మిగులుతాయని, సొంతిల్లు అమలు వల్ల క్వార్టర్ల మెయింటెనెన్స్ పై దృష్టి సారించకుండా, అధికారులు యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తిపై దృష్టి సారించవచ్చన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ రేట్ల ప్రకారం కంపెనీ చెల్లించే ఇంటికి కిరాయి వస్తుందని, యాజమాన్యం వడ్డీ లేని రుణం 30లక్షలు చెల్లిస్తే నయా పైసా ఖర్చు లేకుండా ఇల్లు నిర్మానం జరుగుతుందని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక సంఘం నాయకులు కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తామని చెప్పిన వాగ్దానం నెరవేరుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి తెలంగాణ ఆర్థిక అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్న కార్మికులకు సొంతిల్లు అమలు కోసం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా తీర్మాణం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మేదరి సారయ్య, తోట నరహరి రావు, ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, విజయ్ కుమార్, ఎస్‌కె గౌస్, ఈద వెంకటేశ్వర్లు, ఎస్. శ్రీనివాస్ తదితరులున్నారు.

## నిరసన దీక్షను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ కార్మికులు మంగళవారం కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని సంవత్సరకాలం గడిచిన హామీల అమలు కావడం లేదని స్థానిక మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాల సబ్బులు నూనెలు చెప్పులు దుస్తుల కుట్టుకూలీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచిన వెయ్యి రూపాయల వేతనం అమలు చేయడం లేదని ఎన్.ఎం.ఆర్ కార్మికుల కాంట్రాక్ట్ కార్మికుల లిస్టులో విలీనం చేయాలని ఇంకా ఇతర సమస్యల పరిష్కారం కొరకు నేడు మున్సిపల్ కార్యాలయం ముందు ఒకరోజు నిరసన దీక్ష చేపడుతున్నామని ఈ నిరసన దీక్షలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . మున్సిపల్ కార్మిక నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య ,ఎడ్లపల్లి రాజయ్య ,పోచమ్మ, భాగ్య, సుక్కమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముందు బాధితురాలి నిరసన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ అనే మహిళ తన తండ్రితో కలిసి మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. తన భర్త కొండ్ల రవీందర్ వేరే మహిళను వివాహం చేసుకొని, తన అన్యాయం చేస్తున్నాడని, అంతేగాక ఆయన పేరున మీద ఉన్న భూమిని అమ్ముకొని తాను కుటుంబానికి పోషించుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## జాబ్‌లు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

జాబ్‌లు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని గోదావరిఖని టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. యైటింక్లయిన్‌కాలనీ రాజీవ్ నగర్ తండా అల్లూరుకు చెందిన దరావత్ రాజేష్ నాయక్ అనే వ్యక్తి పిఎంఎఫ్ఎంఇ పథకం పేరుపై అన్నపూర్ణ అల్లూరు ఫుడ్స్ కంపెనీలో జాబ్స్ ఇప్పిస్తానని, పది వేల వేతనం ఉంటుందని చెప్పి కొంత మంది నుంచి 2600 రూపాయల నుంచి 5200 రూపాయల వరకు వసూలు చేయగా, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాద రావు తెలిపారు. ఈ వ్యక్తి ఓ రాజకీయ పార్టీ పేరు చెప్పి ప్రభుత్వ స్కీముల్లో ఇప్పిస్తానని మభ్య పెట్టి అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేశాడని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇటువంటి మోసపూరిత మాటలు నమ్మి మోసపోతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మహాగణపతికి పంచామృత అభిషేకము

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసాలో బుధవారం రోజున సంకష్టహర చతుర్థి సందర్భముగా ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల వరకు భక్తులందరికీ స్వయంగా పంచామృత అభిషేకం చేసుకునే భాగ్యాన్ని భక్తులందరికీ ఉచితంగానే పంచామృతాలు కలిపి ఇవ్వబడతాయి తెలిపారు భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ నలమాస గంగాధర్ కోరారు అభిషేకం తర్వాత గణపతి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం తోపాటు వేద బ్రాహ్మణులతో ఆశీర్వాదం తీర్థ ప్రసాదం అందించడం జరుగుతుందని భక్తులందరికీ అందరికీ మహా గణపతి కృపా కటాక్షాలు కలగాలని భక్తులందరూ ఆహ్వానితులే అని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని సూచించారు

## ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ఎన్నికల హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత పది రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం భోజన విరామ సమయంలో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ లో ఏళ్ల నుంచి సేవలందిస్తున్న 20 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని అన్నారు. ఎన్నికల కంటే ముందు వరంగల్లో జరిగిన బహిరంగ సభలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి గౌరవ వేతనం ఇస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సకాలంలో సరైన నిర్ణయం తీసుకో కుంటే, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టే కార్యాచరణకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమ్మె నిర్వాహకులు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్, పురుషోత్తం, లింగమల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, సంధ్య, వనిత, రాజేష్, భారతి, అశోక్,సత్యనారాయణ,సమత పాల్గొన్నారు



## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘీభావం

### జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

*జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద నిరవదిక సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా వారిని కలిసి సంఘీభావం తెలియజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గంటలోనే మీ సమస్యలు నెరవేరుస్తామని ఆనాడు రేవంత్ రెడ్డి వాగ్దానం చేశారు కానీ,సంవత్సరమైనా వారి డిమాండ్లు పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్ళు సీట్లోకి మిమ్మల్ని రోడ్ల మీదికి కూర్చోబెట్టారు అని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మేము మీకు అండగా ఉంటామని,వాళ్లకు ధైర్యం చెప్పారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండలా అధ్యక్షులు తుమ్మ గంగాధర్,ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లం మల్లేష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ అవరి శివకేసరి బాబు నాయకులు ఎల్లాల దామోదర్ రావు చిట్ల రమణ , వెంకటేశ్వరావు గంగా రెడ్డి హరీష్ సనీత్ రావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగ రెడ్డి భగవాన్ సాయి బాలె చందు,వేణు మాధవ్ చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పద్మశాలి సంఘము రాష్ట్ర కార్యదర్శి గా చంద్రశేఖర్

*రాయికల్ ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన జక్కుల చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం హరిహర కళాభవన్ హైదరాబాద్ నందు జరిగింది. తెలంగాణ పద్మశాలి సంఘ అభ్యున్నతికి , సమాజహిత కార్యక్రమాలు చేస్తున్న కృషిని గుర్తించి కార్యదర్శి బాధ్యతలు అందచేసిన వారికి, నియామకానికి సహకరించిన టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్, రాష్ట్ర సంఘ గౌరవ సలహాదారులు భోగ వెంకటేశ్వర్లు ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లకు చంద్ర శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. వీరు మాట్లాడుతూ పద్మశాలి అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలి సంఘ రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల చంద్ర శేఖర్ నియామకం పట్ల జగిత్యాల జిల్లా ప్రాంత పద్మశాలి బాంధవులు, భూపతిపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## రైతు సహకార సంఘం సందర్శనలో సిబిఐ మాజీ డైరెక్టర్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ లో సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఏడిఏ అశోక్ కుమార్ తో కలసి లక్ష్మీపూర్ గ్రామంలో రైతుల సహాయ సహకార సంఘం సందర్శనలో రైతులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు లక్ష్మీపూర్ లో రైతు ఉత్పత్తి దారుల సంఘం గోదాములని పరిశీలించారు రైతులు స్థానిక సిబ్బందితో సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యాకలాపాలను అడిగి తెలుసుకున్నారు గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసి సమావేశ వేదికలో పాల్గొన్నారు ఈ సందర్భంగా లక్ష్మిపూర్ సహకార సంఘం చైర్మన్ పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులందరం అశోక్ కుమార్ సూచనలతో ఒక్కో రైతు రెండువేలమూడువందల రూపాయల సభ్యత్వం తో రెండువందల మందితో సంఘంగా ఏర్పడి నేడు ఐదువందలఏభై మంది రైతులు సభ్యులుగా ఏర్పడిందని ఒక్కో రైతు షేర్ విలువ సుమారు ఇరవైమూడువేల వరకు చేరింది తెలిపారు రైతులంతా కలసి విత్తన ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో ఒక ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్ నడుపుతూ తక్కువ ధరకు ఎరువులు అందించడంతో పాటు నాబార్డ్ నిధులతో ఒక గోదాము సైతం నిర్మించామని దాన్యాన్ని బియ్యంగా చేసి లక్ష్మీపూర్ బ్రాండ్ పేరుతో వినియోగదారులకు అందించే ప్రయత్నం చేస్తూ ఇక్కడి రైతుల సమస్యలపై పోరాడుతున్న సమయంలోగత ప్రభుత్వాలు కక్ష గట్టి రైతులని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు అనంతరం మాజీ ఏడిఏ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రైతులు సంఘటితం అయి ముందుకు వెలుతూ రైతులను పీడిస్తున్న అవినీతి అధికారులను ప్రశ్నిస్తూ ముందుకు వెళ్లాలని రైతులను లంచాల పేరుతో వేదిస్తున్న అధికారులకు ఎదురించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి జెడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ స్థానిక రైతులు సంఘంగా ఏర్పడి ముందుకు వెళుతున్న తీరు ప్రశంసనీయం అని దేశంలో ఆదర్శ గ్రామాలుగా ఉన్న అంకాపూర్ ములుకనూరు లకు దీటుగా లక్ష్మిపూర్ నిలుస్తుందని ఇక్కడి రైతులు ఇంకా ముందడుగు వేసి తాము పండించిన పంటలను ఆహార ఉత్పత్తులుగా మార్చేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ వైపు దృష్టి సారించడం తో పాటు సేంద్రియ వ్యవసాయం వైపు సాగి ఆహార ఉత్పత్తులను బయటి దేశాలకు ఎగుమతులు చేసే విధంగా ముందుకు వెళ్లాలని నేటి యువత సైతం వ్యవసాయ అనుబంధ రంగాలవైపు దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో యూత్ ఫర్ యాంటికరప్షన్ సంస్థ ప్రతినిధి రాజేందర్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పర వెంకట్ రెడ్డి చైతన్య హైస్కులు చైర్మన్ క్యాతం గంగారెడ్డి లక్ష్మీపూర్ సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ గర్వందుల చిన్న గంగయ్య మాజీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి డైరెక్టర్ లు కొట్టాల మోహన్ రెడ్డి నల్ల రాజేశ్వర్ రెడ్డి గడ్డం లింగారెడ్డి నాలువాల పోశయ్య ఏలేటి రాజిరెడ్డి ఏలేటి స్వామి రెడ్డి గడ్డం కాటిపల్లి కుమార్ తిరుపతి మనోహర్ తిరుపతి సంగెపు తిరుపతి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి గడ్డం రాజిరెడ్డి జయంత్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టులు

*బుగ్గారం ప్రభాతవార్త 17*

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 51 నీ సవరించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని వర్కర్స్ వేతనాలు చెల్లించే విషయంలో జాప్యం జరుగుతుందని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ డిసెంబర్ 17న ఈరోజు హైదరాబాద్లోని గ్రామపంచాయతీ సిబ్బంది వారి సమస్యలు పరిశీలించే విషయమై ప్రభుత్వము స్పందించాలని కార్మిక ఉద్యోగాల సంఘాల జేఏసీ తో చర్చలు జరపాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ఈరోజు హైదరాబాద్లో మీటింగ్ జరగాల్సి ఉంది అందుకు ముందుగానే పోలీసులు ముందస్తు అరెస్టులు ఉదయము ఐదు నుంచే గ్రామ సిబ్బందిని అరెస్టు చేయడమ సబబు కాదని కోరారు



## 200 సంవత్సరాల క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..*

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట హైస్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ అందె నారాయణ తయారుచేసిన 200 సంవత్సరాల క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి కే రాము మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ 1900 సంవత్సరం మార్చి నుండి 2099 సంవత్సరం ఫిబ్రవరి వరకు 200 సంవత్సరాలు క్యాలెండర్ గా ఉపయోగపడుతుందనీ ఈ క్యాలెండర్ ద్వారా ఆలోచన శక్తి లాజికల్ థింకింగ్ ను అభివృద్ధి చేయవచ్చుని క్యాలెండర్ ద్వారా గత సంవత్సరాలు ఒకే మాదిరిగా వచ్చిన సంవత్సరాలు మరియు నెలలు భవిష్యత్తు లో వచ్చే సంవత్సరాలు నెలలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.కంప్యూటర్ కంటే వేగంగా దీని ద్వారా కాల్కులేషన్స్ తెలుసుకునే అవకాశం ఉంటుందనీ ఇది జ్యోతిష్యులకు కూడా ఉపయోగపడుతుందన్నారు దీని ద్వారా గణితంలో అవగాహన శక్తి పెంపొందించవచ్చని వారన్నారు ఈ క్యాలెండర్ తయారుచేసిన నారాయణను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు



# ఇందిరమ్మ సర్వేలో అవాంతరాలకు తావు లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

మల్లాపూర్, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో పలు వార్డులలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను మంగళవారం తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుం బాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారుసాతారం గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి. కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, హౌసింగ్ ఇఇ రాజేశ్వర్, ఈ ఈ పి ఆర్ అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతన్నలను కాపాడాలని అంబేడ్కర్‌కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న ఆరాచకాలు, అణిచివేతలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బారి నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమె ్మల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాసో_ందన్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారి రోడ్డున పడేసే కుట్ర చేస్తుందన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు



నిరసనగా రైతున్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి సుద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ ్కర్ విగ్రహానికి వినతి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావ్, ఫహీం, బట్టు సునీల్‌లతో పాటూ పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులతో, వెటర్నరీ డాక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసం వర్ధక శాఖ చేపడుతున్న ప్రతి అంశాన్ని కూలంకషంగా సమీక్ష నిర్వహించి, సాధిస్తున్న పురో గతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికారులు వివరిస్తూ ప్రస్తుతం 21వ అఖిల భారత పశుగణన లో మా సిబ్బంది అందరూ వారికి కేటాయించిన గ్రామాల్లో గడపగడపను సందర్శించి రైతుల వివరాలు, పశువుల వివరాలు సంపూర్తిగా యాప్ లో నమోదు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం నవంబర్ నుండి ఫిబ్రవరి 2025 వరకుకొనసాగుతుంది. గత మూడు నెలలుగా జరిగిన పశువుల్లో గాలికుంటు టీకాలు, గొర్రెలు పి పి ఆర్ టీకాలు, పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్ టీకాలు ల గురించి అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్, వెటర్నరీ డాక్టర్ లు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలు ?

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.




జగిత్యాల గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులకు ప్రభుత్వం ముందుగా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక కసరత్తును సైతం పూర్తి చేసినట్లు తెలుస్తుంది అన్ని రకాల లెక్కలు వేసుకున్నాకే ఈ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం గతంలో సర్పంచ్ఎన్నికల కంటే ముందు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే ఎంపీటీసీ జెడ్పీటీసీ సభ్యులకు పార్టీల గుర్తుల ఆధారంగా ఎన్నికలు జరుగుతాయి ఎన్నికల్లో ఇప్పటివరకు అధికార ఎతెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన టిఆర్ఎస్ నాయకులు జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద నిరవదిక సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా వారిని కలిసి సంఘీభావం తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గంటలోనే మీ సమస్యలు నెరవేరుస్తామని ఆనాడు రేవంత్ రెడ్డి వాగ్దానం చేశారు కానీ, సంవత్సరమైనా వారి డిమాండ్లు పరిష్కరించలేదని అన్నారు. ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్ళు సీట్లోకి మిమ్మల్ని రోడ్ల మీదికి కూర్చోబెట్టారు అని అన్నారు. ..సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నేరావేరే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మేము మీకు అండగా ఉంటామని, వాళ్లకు ధైర్యం చెప్పారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండలా ఆధ్యక్షులు తుమ్మ గంగాధర్, ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లం మల్లేష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ అవరి శివకేశరీ బాబు నాయకులు ఎల్లాల దామోదర్ రావు చిట్ల రమణ , వెంకటేశ్వరావు గంగా రెడ్డి హరీష్ సనీత్ రావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగ రెడ్డి భగవన్ సాయి బాలే చందు, వేణు మాధవ్ చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ార్టీకే అత్యధిక స్థానాలు దక్కినట్లు గత చరిత్ర స్పష్టంచేస్తోంది ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలను సర్పంచ్ ఎలక్షన్స్ కన్నా ముందే నిర్వహిస్తే ప్రభుత్వానికి సానుకూల ఫలితాలతో అనువైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది

# అన్నదాతకు అందుబాటులో న్యాయం

**- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**

కొనరావుపేట, ప్రభాతవార్త.




ప్రతి దశలోనూ అన్నదాతకు చట్టపరంగా సాయం అందించటం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ప్రధాన ధ్యేయమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్. ప్రేమలత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ ఆధ్వర్యంలో మంగళవారం కొనరావుపేట రైతు వేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌లు, రైతులకు ఆర్గానిక్ వ్యవసాయం గురించి వివరించారు. రైతాంగానికి వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమం పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం మల్కాపేటలోని ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి సందీప్, కల్యాణ్ చక్రవర్తి, న్యాయవాది, లోక్ అదాలత్ సభ్యులు ఆడేపు వేణు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఏడ్ కౌన్సెల్ మల్లేష్ యాదవ్, కుంట శ్రీనివాస్, కీసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**-స్కానింగ్ సెంటర్ లలో వైద్య అధికారి తనిఖీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల: స్కానింగ్ సెంటర్ లను మంగళవారం మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్లు నిబంధనలకు లోబడి పని చేయాలని ఎవరైనా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు. ప్రతి నెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్లో సమర్పించి 5వ తేదీ లోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిసిపి ఎన్ డిటి టీమ్ మెంబర్స్ భూమేశ్వర్, రాజేశం హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

రాయికల్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా వీ.శి. సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంతమంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.